తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ ఆదివారం 18-02-2024 పేజీల్-12

# భారత్‌లో 2 లక్షల 'ఎక్స్' ఖాతాల నిషేధం

న్యూఢిల్లీ,ఫిబ్రవరి17: సోషల్ మీడియా వాడకంతో పాటే దానిని దుర్వినియోగం చేసే వారి సంఖ్యా పెరిగిపోయింది. నిబంధనలను ఉల్లంఘించే యూజర్ల పట్ల ఎలాన్ మస్క్ నేతృత్వంలోని 'ఎక్స్' సంస్థ నిత్యం కన్నేసి ఉంచుతుంది. దేశంలో అలా గీత దాటిన 2 లక్షలకుపైగా ఖాతాలను ఆ సంస్థ తొలగించింది. డిసెంబర్ 26-జనవరి 25 మధ్య మొత్తం 2,3,1215 ఖాతాలను నిషేధించింది. పిల్లలపై లైంగిక వేధింపులు, అనుమతి లేకుండా ఒకరి అసభ్యకర చిత్రాలను ట్యాగ్ చేయడం, షేర్ చేయడం వంటి ఆరోపణలపై తొలగించినవే వీటిలో అధికంగా ఉన్నాయి.టెర్రరిజానికి ఊతమిస్తున్న మరో 1945 అకౌంట్లను మిగతా 2లో..

# కులగణనపై తలాతోక లేని తీర్మానం

## కుల గణన ఎప్పటి వరకు పూర్తి చేస్తారు

## విధివిధానాలను ప్రకటించండి

## ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్

## సీఎం రేవంత్‌పై కవిత ఫైర్

హైదరాబాద్,ఫిబ్రవరి17:
ఇటీవల కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ వేదికగా కులగణనను చేస్తామని స్పష్టం చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ అంశంపై పలు అనుమానాలను లేవనెత్తుతూ బీఆర్ఎస్ పార్టీ మండిపడింది. తాజాగా ఎమ్మెల్సీ కవిత కులగణనపై మరోసారి మీడియాతో మాట్లాడారు. తలాతోక లేని తీర్మానాన్ని ఆమోదించి కులగణనను ఏ విధంగా చేస్తారని కవిత ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బీసీ కులగణన ఎప్పటిలోగా పూర్తి చేస్తారు ? ఎలా చేస్తారు ? ఏ సంస్థ ద్వారా కులగణన చేయిస్తారు ? బడ్జెట్ లో అందుకు కేటాయించిన నిధులెంతా ? కులగణన లక్ష్యాలేంటి ? అన్న అంశాలపై ప్రభుత్వం తీర్మానంలో స్పష్టత ఇవ్వలేదని ఎండగట్టారు. కులగణన తీర్మానం కంటితుడుపు చర్యగా మభ్యపెట్టే విధంగా ఉందని ధ్వజమెత్తారు. తలాతోక లేని తీర్మానం మిగతా 2లో..



# టీఎస్‌పీఎస్‌సీ ఫలితాలు విడుదల

హైదరాబాద్,ఫిబ్రవరి17:
తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ విభాగాల్లో 547 పోస్టుల భర్తీకి 6 ఉద్యోగ ప్రకటనల కింద నిర్వహించిన పరీక్షల ఫలితాలు విడుదలయ్యాయి. ఈ మేరకు జనరల్ ర్యాంకు మెరిట్ జాబితాలను విడుదల చేసింది టీఎస్‌పీఎస్‌సీ. టౌన్‌ప్లానింగ్ బిల్డింగ్ ఓవర్‌సీర్, డ్రగ్ ఇన్‌స్పెక్టర్, హార్టికల్చర్ అధికారి, లైబ్రేరియన్లు, ఏఎంవీఐ, వ్యవసాయ అధికారి పోస్టుల భర్తీకి 2022లో నోటిఫికేషన్లు ఇవ్వగా.. 2023 మే, జూన్, జులై నెలల్లో కంప్యూటర్ ఆధారిత వ్రాతపరీక్షలు నిర్వహించారు. తాజాగా ఈ పరీక్షల జనరల్ ర్యాంకు జాబితాలను విడుదల చేసిన టీఎస్‌పీఎస్‌సీ.. ఫలితాల వివరాలను వెబ్‌సైట్‌లో పొందుపరిచింది. ధృవీకరణ పత్రాల పరిశీలనకు 1:2 నిష్పత్తిలో జాబితాలు త్వరలో ప్రకటించనున్నారు. మరో వైపు గురుకుల విద్యా సంస్థల్లో ఉద్యోగాల భర్తీ ప్రక్రియ కూడా వేగవంతమైంది.
మిగతా 2లో..



# తెలంగాణలో 12 మంది అడిషనల్ ఎస్పీల బదిలీ

హైదరాబాద్,ఫిబ్రవరి17:
తెలంగాణ పోలీసు శాఖలో బదిలీలు కొనసాగుతున్నాయి. ఇప్పటికే భారీగా డీఎస్పీలు, ఏఎస్పీలను బదిలీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం తాజాగా మరో 12 మంది అడిషనల్ ఎస్పీలకు స్థానచలనం కలిగించింది. ఈ మేరకు డీజీపీ రవిగుప్తా శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వుల ప్రకారం.. నిజామాబాద్ అడిషనల్ డీసీపీగా ఎస్ రమేశ్, ఆదిలాబాద్ అడిషనల్ ఎస్పీగా సురేందర్ రావు, హైదరాబాద్ ట్రాఫిక్-3 అడిషనల్ డీసీపీగా రామారావు, సైబరాబాద్ క్రైమ్ అడిషనల్ డీసీపీగా శ్రీనివాసులు, మెదక్ అడిషనల్ ఎస్పీగా రెహ్మాన్, నిర్మల్ అడిషనల్ ఎస్పీగా శివకుమార్ నియమితులయ్యారు.

# ప్రాజెక్టుల నాణ్యత గురించి పట్టించుకోలేదు

## తొందరగా కట్టాలన్న ఆతృత తప్ప మరేమీ లేదు

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విమర్శలు

హైదరాబాద్,ఫిబ్రవరి17:
తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు వాడివేడిగా సాగుతున్నాయి. ఇరిగేషన్ శ్వేతపత్రంపై అసెంబ్లీలో చర్చ జరిగింది. కేసీఆర్ సభకు రావాలని, ప్రాజెక్టులను తొందరగా కట్టాలన్న ఆతృత తప్ప, వాటి నాణ్యత గురించి పట్టించుకోలేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విమర్శలు గుప్పించారు. బీఆర్ఎస్ హయాంలోనే మేడిగడ్డ కూలిపోయిందని మంత్రి పొంగులేటి వ్యాఖ్యానించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో జరిగిన విషయాలను కోడ్ చేస్తూ బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతున్నారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తెలంగాణ కు మిగతా 2లో..



# హర్యానాలో కురుమ సంఘం భవనానికి కృషి చేస్తా

## గవర్నర్ బండారు దత్తాత్రేయ

హైదరాబాద్,ఫిబ్రవరి17: హర్యానా రాష్ట్రంలో కురుమ సంఘం భవన నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని ప్రభుత్వం ద్వారా కేటాయించేందుకు కృషి చేస్తానని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ తెలిపారు. హైదరాబాద్‌లోని రాష్ట్ర కురుమ సంఘం కార్యాలయంలో సంఘం అధ్యక్షుడు, ఎమ్మెల్సీ యెగ్గె మల్లేషం ఆధ్వర్యంలో నిర్వహించిన షెపర్డ్ ఇండియా ఇంటర్నేషనల్ డెలిగేట్స్ 2024 సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ కురుమలు రాజకీయంగా రాణించి, చట్ట సభలలో ప్రాతినిధ్యం వహించాల్సిన అవసరంఉందని పేర్కొన్నారు. హర్యానా లో కురుమ అకాడమిక్ హాస్టల్ భవనం కోసం స్థలం కావాలని ఎమ్మెల్సీ కోరగా ప్రభుత్వం తరపున కేటాయించేందుకు గాను తన వంతు కృషి చేస్తానని తెలిపారు. మాజీ కర్నాటక మంత్రి హెచ్ఎం రేవన్న మిగతా 2లో..



## టీఎస్‌పీఎస్సీ ఫలితాలు విడుదల

మొదటిపేజీ తరువాయి..

ఇప్పటికే గురుకుల డిగ్రీ కాలేజీలు, గురుకుల జూనియర్ కాలేజీల్లోని ఫిజికల్ డైరెక్టర్, లైబ్రేరియన్ ఉద్యోగాలతోపాటు గురుకుల పాఠశాలల్లో ఫిజికల్ డైరెక్టర్, లైబ్రేరియన్, పోస్టు గ్రాడ్యుయేట్ టీచర్ పోస్టులను భర్తీ చేశారు. మరో 7 వేల ఉద్యోగాలకు సంబంధించిన ప్రక్రియను తెలంగాణ గురుకుల విద్యాసంస్థల నియామకాల బోర్డు వేగవంతం చేసింది. ఈ నెలాఖరులోగా అన్ని కేటగిరీలలో ఉద్యోగాలకు అర్హులైన అభ్యర్థులను ఎంపిక చేసేలా టీఎస్పీఎస్సీ కసరత్తు చేస్తోంది. ఈ క్రమంలో డిగ్రీ కాలేజీల్లోని 793 లెక్చరర్ ఉద్యోగాలు, జూనియర్ కాలేజీల్లో 1924 జూనియర్ లెక్చరర్ ఉద్యోగాలకు సంబంధించి 1:2 నిష్పత్తిలో వేర్వేరుగా ప్రాథమిక ఎంపిక జాబితాలను విడుదల చేసింది. ఈ నెల 19వ తేదీ నుంచి ధృవపత్రాల పరిశీలన, అభ్యర్థులకు డెమో పరీక్షలను నిర్వహించేలా ప్రణాళిక సిద్ధం చేసింది.

## ప్రాజెక్టుల నాణ్యత గురించి పట్టించుకోలేదు

మొదటిపేజీ తరువాయి..

అన్యాయం జరిగిందనే తెలంగాణ తెచ్చుకున్నామన్నారు మంత్రి పొంగులేటి. అంతేకాకుండా.. అయినా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గురించి ఎందుకు మాట్లాడుతున్నారో అర్థం కావడం లేదని, కాళేశ్వరం కు అన్నీ తానే అని చెప్పుకుంటున్నా కేసీఆర్.. ఇప్పుడు ప్రాజెక్టు డ్యామేజ్ పై చర్చ కు ఎందుకు రావడం లేదన్నారు మంత్రి పొంగులేటి.ఒకనాడు కేసీఆర్ కు దేవాలయం అయిన మేడిగడ్డ.. ఇప్పుడు బొందల గడ్డ ఎలా అయింది ఆయన ప్రశ్నించారు. ప్రాజెక్టును తొందర గా కట్టాలనే ఆతృత తప్పు..ప్రాజెక్టు నిర్మాణం లో క్వాలిటీ గురించి పట్టించుకోలేదని, ప్రాజెక్టు ప్రమాదం బీఆర్ఎస్ హాయాం లోనే జరిగింది.. ప్రమాదం జరిగిన తర్వాత నీటి ని ఎత్తిపోసారో లెక్కలు చెప్పగలరా అని ఆయన సవాల్ విసిరారు. కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడే మేడిగడ్డ కూలిపోయింది..మరి ఆనాడు మేడిగడ్డ దగ్గర నీటిని ఎందుకు నిల్వ చేయలేదన్నారు. కనిపిస్తున్న దృశ్యాలను కూడా బీఆర్ఎస్ అంగీకరించడం లేదన్నారు. మూడు పిల్లర్లే కాదు..మరో మూడు ప్రాజెక్టులు డౌటేనన్నారు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. కొత్త ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు బీఆర్ఎస్ కు లేదు.. సలహాలిచ్చే హక్కే ఉందన్నారు. గత సర్కార్ ప్రాజెక్టులపై దోపిడి చేసిందని ఆరోపించారు.

## మేడారం జాతరకు ప్రత్యేక రైళ్లు

మేయిన్ పేజీ తరువాయి..

ప్రకటించింది. సికింద్రాబాద్ నుంచి వరంగల్ వరకు ఐదు రోజుల పాటు, అలాగే నిజామాబాద్ నుంచి వయా సికింద్రాబాద్, వరంగల్ మధ్య 4 రోజుల పాటు ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు అధికారులు తెలిపారు. దీంతో పాటుగా కాగజ్ నగర్ నుంచి వరంగల్ వరకు మరో ప్రత్యేక రైలు అందుబాటులో ఉందన్నారు. రైల్వే స్టేషన్ నుంచి నేరుగా మేడారానికి ప్రత్యేక బస్సులను ఆర్టీసీ నడుపుతున్నందున భక్తులకు ప్రయాణం సుగమం అవుతుందని.. ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని క్షేమంగా దర్శనం చేసుకుని ఇళ్లకు తిరిగి వెళ్లాలని రైల్వే అధికారులు కోరారు.'నరేంద్రమోడీ ప్రభుత్వం, గిరిజన సంస్కృతి, సంప్రదాయాల విషయంలో, గిరిజన సమాజం సంక్షేమం విషయంలో చిత్తశుద్ధితో పనిచేస్తోంది. అందులో భాగంగానే.. సమ్మక్క–సారక్క జాతరకు ప్రత్యేక రైళ్లు వేయడంతోపాటుగా జాతర ఏర్పాట్లకోసం రూ.3కోట్లను కేటాయించింది' అని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. మేడారం సమ్మక్క సారక్క జాతరలో ప్రత్యేక ఆకర్షణగా హెలికాప్టర్ సేవలు అందుబాటులోకి రానున్నాయి. ఈ నెల 21 నుంచి 24వ తేది వరకు మహాజాతర నేపథ్యంలో టూరిజం శాఖ ఆధ్వర్యంలో.. బెంగళూర్‌కు చెందిన తుంబి ఏవియేషన్ సంస్థ భక్తులకు హెలికాప్టర్ సేవలను అందించనుంది. అయితే గత 2 జాతరలతో పోలిస్తే ధరలు పెంచడంతో.. తగ్గించే విషయంపై అధికారులు చర్చిస్తున్నారు. మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు 2010లో హెలికాప్టర్ సర్వీసులు ప్రారంభమయ్యాయి. మొదటగా టర్బో ఏవియేషన్ ఆధ్వర్యంలో మామునూర్ ఎయిర్ పోర్ట్ నుంచి వీటిని నడిపారు. 2018 జాతరకు వచ్చేసరికి మరో 2 సంస్థలు రంగంలోకి దిగాయి.అయితే 2020,2022 వచ్చేసరికి కరోనా కారణంగా ఒకే సంస్థ ముందుకొచ్చింది. ఈ సారి కూడా ఒకే హెలికాప్టర్ ద్వారా సేవలు అందించనున్నారు.తుంబి ఏవియేషన్ సంస్థ అందిస్తున్న హెలికాప్టర్ సేవల్లో ప్రధానంగా జాయ్ రైడ్ పేరుతో.. జాతర జరిగే ప్రాంతం మీదుగా 6 నుంచి 7 నిమిషాల పాటు హెలికాప్టర్ చక్కర్లు కొట్టనుంది. అమ్మవారి గద్దెల పక్క నుంచి మొదలయ్యే రైడ్ జంపన్నవాగు, చిలుకలగుట్ట పక్క నుంచి చుట్టూరా ఉండే జాతర పరిసరాల మీదుగా ఉంటుంది. దీనికోసం ఒక్కొక్కరి నుంచి 4800 రూపాయలు వసూలు చేయనున్నారు. ఇక షటిల్ సర్వీస్ పేరుతో హనుమకొండ నుండి మేడారం జాతరకు మరో జర్నీ ఉంటుంది. హెలికాప్టర్‌లో ఒకేసారి ఆరుగురు ప్రయాణించే వీలుంది. ఇందులో ఒక్కొకరికి రానుపోను రూ.29 వేలు తీసుకుంటారు. ఇందులో భాగంగా స్పెషల్ పాస్ ఇస్తారు. దీంతో అమ్మవారి గద్దెల వద్ద వీవీఐపీ దర్శనం చేసుకునే అవకాశం ఉంటుంది. 2022లో హనుమకొండ నుంచి మేడారం రైడ్‌కు ఒక్కొకరికి 20 వేల రూపాయలు టికెట్ పెట్టారు. జాతరలో ఏరియల్ వ్యూ, జాయ్‌రైడ్ కోసం ధర రూ.3,700గా నిర్ణయించారు. అయితే తుంబి ఏవియేషన్ సంస్థ ప్రస్తుతం ధరలను మరింత పెంచింది. హనుమకొండ నుంచి 29వేల రూపాయలు, మేడారం లోకల్ జాయ్ రైడ్ అయితే 4,800 రూపాయలతో అధికారులకు వారం కింద కొటేషన్ ఇచ్చింది. పెరిగిన హెలికాప్టర్ ఫ్యూయల్ ధరల వల్లే రేట్లు పెంచామని తుంబి ఏయిర్‌వేస్ ప్రతినిధులు చెబుతున్నారు. పెరిగిన ధరలు భక్తులకు ఇబ్బంది కలిగేలా ఉన్నాయని టూరిజం అధికారులు సంస్థ దృష్టికి తీసుకెళ్లారు. పెంచిన ధరల్లో ఎంతో కొంత తగ్గించేలా చూసేందుకు జిల్లా అధికారులు ప్రయత్నిస్తున్నారు. మేడారంలో భక్తుల కోసం తాత్కాలిక బస్ స్టేషన్‌ను మంత్రి సీతక్క ప్రారంభించారు. 55 ఎకరాల్లో బెస్ క్యాంప్‌తో కూడిన బస్ స్టాండ్ ను ఏర్పాటు చేసింది ప్రభుత్వం. ఒకే సారి 30 వేల మంది క్యూ లైన్లో ఉండేలా బేస్ క్యాంప్ ఏర్పాటు చేశారు అధికారులు. మేడారం వచ్చే భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు చేశామని మంత్రి సీతక్క వెల్లడించారు. అసెంబ్లీ సమావేశాలు ఉన్నందున మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ , పొంగులేటి సుధాకర్ ప్రారంభానికి రాలేక పోయారని ఆమె వెల్లడించారు. గతంతో పోలిస్తే 20 ఎకరాలను ఎక్కువగా బస్ స్టాండ్ ను విస్తరించామని ఆమె పేర్కొన్నారు. భక్తులకు కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేశామని, రెండు సంవత్సరాల కొకసారి సమ్మక్క, సారక్క వన దేవతలు బయటకు వస్తారన్నారు. డబ్బులతో సంబంధం లేకుండా ప్రజలు వచ్చే పండుగ మేడారం జాతర అని ఆమె అన్నారు. వందల కిలోమీటర్లు బంగారాన్ని నెత్తిన పెట్టుకొని వస్తారని, మేడారం కు వచ్చే దారిలో పార్కింగ్, తాత్కాలిక బస్ స్టాండ్లను ఏర్పాటు చేశామన్నారు. మేడారం జాతర విజయవంతం లో టీ ఎస్ ఆర్టీసీ కృషి ఎంతో ఉంటుందని, భక్తులు స్వీయనియంత్రణ తో దర్శనం చేసుకోవాలనీ కోరుతున్నామన్నారు.

## హర్యానాలో కురుమ సంఘం భవనానికి కృషి చేస్తా

మొదటిపేజీ తరువాయి..

మాట్లాడుతూ దేశంలోని వివిధ రాష్ట్రాల్లో 12 కోట్ల మంది కురుమలు ఉన్నారని, ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధంగా కురుమలను పిలుచుకుంటారని తెలిపారు. ఎమ్మెల్సీ యెగ్గె మల్లేషం మాట్లాడుతూ దేశంలోని అన్ని రాష్ట్రాల్లో దశల వారీగా కురుమ వసతి హాస్టల్ భవనాలను నిర్మించి అందులో అకాడమిక్ స్టడీ సర్కిల్‌లను ఏర్పాటు చేసి నిరుపేద కురుమలకు ఐఏఎస్, ఐపీఎస్ పోటీ పరీక్షలకు కోచింగ్ ఇప్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. జాతీయ సమావేశంలో షెపర్డ్ ఇండియా ఇంటర్నేషనల్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎహెచ్ విశ్వనాథ్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బూరుగడ్డ నాగేష్, క్యామ మల్లేషం, రాష్ట్ర కురుమ సంఘం ప్రధాన కార్యదర్శి బండారు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కులగణనపై తలాతోక లేని తీర్మానం

మొదటిపేజీ తరువాయి..

చేయడం పట్ల తాము తీవ్ర నిరసన తెలియజేస్తున్నామని ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు సమాధానం



చెప్పాలని కవిత ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.బీహార్, కర్నాటక, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల్లో అసెంబ్లీలో బిల్లు పెట్టి ఆమోదించి నిధులు కేటాయించడమే కాకుండా కులగణన పూర్తి చేయడానికి నిర్ణీత గడువును విధించాయని గుర్తు చేశారు. దాంతో బీహార్ లో బీసీల మొత్తం రిజర్వేషన్లను ఆ రాష్ట్ర ప్రభుత్వం 75 శాతానికి పెంచగలిగిందని, ఎంబీసీలకు 25 శాతం రిజర్వేషన్లు కల్పించిందని, బీసీలకు అదనంగా 28 శాతం కల్పించి 43 శాతానికి పెంచిందని వివరించారు. కాబట్టి బీసీ కులగణనకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే, ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు బీసీ సబ్ ప్లాన్ కు కూడా చట్టబద్ధత కల్పించాలని, బీసీలకు ఏటా రూ. 20 వేల కోట్లు కేటాయించాలి సూచించారు. అందరికీ ఆరాధ్య దైవమైన మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని అసెంబ్లీ ఆవరణలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బీసీ సబ్ ప్లాన్ కు అతీగతీ లేని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉన్నట్లు కనిపించడం లేదన్నారు. కౌన్సిల్ లో తాము ప్రశ్నిస్తే కూడా మంత్రులు జవాబు చెప్పలేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి బీసీ వ్యతిరేక చరిత్ర అని మండిపడ్డారు. మండల్ కమిషన్ సమయంలో పార్లమెంటులో రాజీవ్ గాంధీ బీసీలకు వ్యతిరేకంగా మాట్లాడదారని చెప్పారు. 2011లో యూపీఏ ప్రభుత్వం రూ. 4500 కోట్లు ఖర్చు చేసి దేశవ్యాప్తంగా కులగణన చేసిందని, కానీ నివేదిక మాత్రం బయటపెట్టాలని తెలిపారు. అలాంటి కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ ఇప్పుడు బీసీల గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు బాధ్యత లేకుండా మాట్లాడుతుండడాన్ని ఖండిస్తున్నామని కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. సమగ్ర కుటుంబ సర్వే వివరాలు ఒకే కుటుంబ దగ్గర ఉన్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్రంగా తప్పుబట్టారు. 2011లో దేశవ్యాప్తంగా చేపట్టి కులగణన వివరాలు గాంధీ కుటుంబం దాచిపెట్టుకుందా ? అని ప్రశ్నించారు. కులగణన చేసిన తర్వాత మూడేళ్ల పాటు యూపీఏ అధికారంలో ఉండిందని అయినా ఆ నివేదికను బహిర్గతం చేయలేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకుచితమైన వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని కల్వకుంట్ల కవిత సూచించారు.

## భారత్‌లో 2 లక్షల 'ఎక్స్' ఖాతాల నిషేధం

మొదటిపేజీ తరువాయి..

కూడా ఈ మైక్రో-బ్లాగింగ్ ప్లాట్‌ఫాం నిలిపివేసింది. మొత్తం మీద నెల రోజుల వ్యవధిలో 2,33,160 ఖాతాలపై 'ఎక్స్' వేటు వేసింది. 2021లో అమల్లోకి వచ్చిన కొత్త ఐటీ నిబంధనల మేరకు ఈ చర్యలు తీసుకున్నట్టు సంస్థ వెల్లడించింది. భారత యూజర్ల నుంచి తమకు 2,525 ఫిర్యాదులు ఎక్స్‌కు అందాయని 'ఎక్స్' సంస్థ తెలిపింది.



# కాగ్ రిపోర్ట్ ఆధారంగా చర్యలు!

మేయిన్ పేజీ తరువాయి..

సాగునీరు అందడంలేదన్నారు. కృష్ణాజలాలను ఏపీకి తాకట్టు పెట్టి దక్షిణ తెలంగాణకు అన్యాయం చేశారని విమర్శించారు. మిడ్ మానేరు, ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి నీరు ఇచ్చి కాళేశ్వరం అని చెప్పారని వెల్లడించారు మంత్రి ఉత్తమ్. కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి ఉపయోగం ఎంతో తెలియదు కానీ..ప్రతియేటా కరెంట్ బిల్లు మాత్రం 10వేల కోట్లు ఉంటుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఇరిగేషన్ శాఖ ప్రాజెక్టుల కోసం 84వేల కోట్ల అప్పు తెచ్చారన్నారు మంత్రి ఉత్తమ్. 'గత ప్రభుత్వం చేసిన ప్రతి రూపాయికి వచ్చే ప్రయోజనం 52 పైసలే.. కాంట్రాక్టర్లకు రూ.వేల కోట్లు లబ్ధి చేకూర్చినట్లు కాగ్ నివేదికలో చెప్పిందన్నారు మంత్రి ఉత్తమ్. అయితే ఈ నేపథ్యంలోనే అసెంబ్లీ ప్రాంగణంలో మంత్రి శ్రీధర్ బాబు మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సిట్టింగ్ జడ్జిని కాళేశ్వరం విచారణకు ఇవ్వాలని హైకోర్టు ను కోరామని ఆయన వెల్లడించారు. జడ్జి లు తక్కువ ఉన్నారు అని హైకోర్టు నుంచి రిప్లై వచ్చిందని, మళ్ళీ లేఖ రాస్తామని ఆయన పేర్కొన్నారు. మా మ్యానిఫెస్టోలో జ్యూడిషియల్ విచారణ అని స్పష్టం చేసామని, సీబీఐ విచారణ కేంద్రం చేస్తా అంటే మేము వద్దు అన్నామని ఆయన పేర్కొన్నారు.

సీబీఐ ఒకటే కాదు వాళ్ళు చేయాలనుకుంటే %జుణ, జుఎజ% ఉందని, వాటితో విచారణ చేస్తే బీఅరెస్, బీజేపీ ఒకటవ్వుతారు అన్న అనుమానం మాకు ఉందన్నారు. కాగ్ నివేదిక మీద కూడా విచారణ జరిపిస్తామని, గతంలో సిట్టింగ్ జడ్జి చేత పలు విచారణలు జరిగాయి, సిట్టింగ్ జడ్జి ని ఎపుడు ఇవ్వలేదు అన్న వాదనలు అవాస్తవమన్నారు. రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం ఉంటే కాళేశ్వరం మీద విచారణ జరిపించే వాళ్ళు %ొా%సిట్టింగ్ జడ్జి ని ఇచ్చే వాళ్ళు విచారణకు అని ఆయన అన్నారు. అనంతరం ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి అసెంబ్లీ లాబీలో చిట్ చాట్ నిర్వహించారు. రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. మిషన్ భగీరథ ఫెయిల్యూర్ స్కీమ్ అని, గ్రౌండ్‌లో సర్వే చేయకుండా వేల కోట్లు ఖర్చు పెట్టి స్కీమ్ స్టార్ట్ చేశారన్నారు. ఊర్లలో మిషన్ భగీరథ నీళ్లు రాక పోవడం, అవి క్లీన్ గా లేకపోవడంతో పబ్లిక్ మినరల్ వాటర్ తాగుతున్నారని, మిషన్ భగీరథ ఓపెనింగ్ పైలాన్ నా నియోజకవర్గంలో చౌటప్పల్‌లో హరీష్ ఓపెన్ చేశారన్నారు. 3 రోజుల కు ఒక సారి చౌటప్పల్ లో నీళ్లు వస్తున్నాయి అవి క్లీన్ గా ఉండటం లేదని, మునుగోడు, దేవరకొండ కు సాగు నీరు ఇవ్వాలని సీఎం కి వినతి పత్రం ఇస్తామన్నారు. డిండి ప్రాజెక్టు కోసం ఎదుల రిజర్వాయర్ నుంచి నీళ్లు తీసుక రావడం కోసం ప్లాన్ రెడీ చేసామని, మునుగోడు, దేవరకొండ లో 3.60 లక్షల ఎకరాల కు నీళ్లు వస్తాయని ఆయన అన్నారు.

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



మేయిన్ పేజీ తరువాయి..

హాజరయ్యారు. కేసీఆర్ రాజకీయ, ఉద్యమ నేపథ్యంతో రూపొందించిన ప్రత్యేక డాక్యుమెంటరీని బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వీక్షించారు. కేసీఆర్‌కు రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆమె కేసీఆర్‌కు ఒక లేఖను, పుష్పగుచ్ఛాన్ని పంపించారు. గవర్నర్ కార్యాలయం నుంచి వచ్చిన ఓ ప్రతినిధి.. కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ గవర్నర్ రాసిన లేఖను, పుష్పగుచ్ఛాన్ని తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు అందజేశారు. కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకు ఆయన మేనల్లుడు, రాష్ట్ర మాజీ మంత్రి హరీశ్‌రావు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ స్వాప్నికుడు, స్వరాష్ట్ర సాధకుడు, ఉద్యమ నాయకుడు కేసీఆర్ అని ఆయన కొనియాడారు. కారణజన్ముడు అయిన కేసీఆర్ చిరస్మరణీయుడిగా నిండు నూరేళ్లు వర్ధిల్లాలని హరీశ్‌రావు ఆకాంక్షించారు. కేసీఆర్ ప్రజల గుండెల్లో చిరకాలం నిలిచిపోయే మహనీయుడని పొగిడారు. ఈ మేరకు ఎక్స్ (%శ%) లో ఆయన ట్వీట్ చేశారు. కాగా కేసీఆర్ జన్మదిన కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏడుపాయల వనదుర్గాభవాని దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డికి ఆలయ అధికారులు, చైర్మన్, కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. తెలంగాణ ప్రజల కోసం, తెలంగాణ అభివృద్ధి పరిరక్షణ కోసం పోరాడేలా కేసీఆర్ సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని ఏడుపాయల ప్రధాన అర్చకులతో ఎమ్మెల్సీ శేరి ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం ఎమ్మెల్సీ శేరి, బీఆర్ఎస్ నాయకులకు ఆలయ చైర్మన్, అర్చకులు శాలువాలతో సన్మానం చేశారు. అనంతరం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల మధ్య కేక్ కటింగ్ చేసి కేసీఆర్ జన్మదిన వేడుకలు జరిపారు. జై తెలంగాణ, లాంగ్ లివ్ బాపు కేసీఆర్ నినాదాలతో ఎమ్మెల్సీ శేరి అనుచరులు హోరెత్తించారు. ఈ కార్యక్రమం అనంతరం మెదక్ జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ శేరి సుభాష్, మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి పట్టణ, గ్రామీణ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి కేసీఆర్ జన్మదిన వేడుకలు జరిపారు. పార్టీ కార్యాలయంలో జరిగిన కేక్ కటింగ్ లో పార్టీ కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శేరి మీడియాతో మాట్లాడుతూ కేసీఆర్ ఎల్లకాలం ఆరోగ్యంగా ఉండాలని, బీఆర్ఎస్ పార్టీని శక్తివంతంగా తయారు చేసి తెలంగాణను పరిరక్షించాలని ఏడుపాయల దు-ర్గమ్మను మొక్కుకున్నానని, తెలంగాణను ఏ విధంగా అయితే కేసీఆర్ సాధించారో, అభివృద్ధి కోసం ఎంత పరితపించారో%ొా % తెలంగాణ కోసం అలాగే నిలబడి కొట్లాడుతారని ఎమ్మెల్సీ ఈ సందర్భంగా అన్నారు.

## రాయపోల్ మండల నూతన బిజెపిఅధ్యక్షులుగా రాజా గౌడ్ ఎన్నిక

**రాయపోల్ ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి):** బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు సిద్దిపేట జిల్లాలో పలు మండలాలకు నూతన అధ్యక్షులను నియమించారు. దానిలో భాగంగానే రాయ-పోల్ మండలానికి నూతన అధ్యక్షులుగా వడ్డేపల్లి గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు రాజా గారి రాజా గౌడ్ ను రాయపోల్ మండల అధ్యక్షులుగా నియమించినట్లు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు గంగాడి మోహన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా మండల అధ్యక్షులుగా నియామకమైన రాజాగారి రాజాగౌడ్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పలు మండలాలకు నూతన అధ్యక్షులు ఎన్నుకోవడం జరిగిందని దానిలో భాగంగానే రాయపోల్ మండలానికి అధ్యక్షులుగా నన్ను నియమించినందుకు జిల్లా అధ్యక్షులు గంగాడి మోహన్ రెడ్డి,



దుబ్బాక మాజీ ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి విభిషన్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ అంబటి బాలేష్ గౌడ్,మండల అధ్యక్షులు వెంకటగౌడ్ తో పాటు నా ఎన్నిక కోసం సహకరించిన బిజెపి నాయకులు, కార్యకర్తలు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నాను. రాయపోల్ మండలంలోని బిజెపి పార్టీ కార్యకర్తలు, నాయకులు అందరి సహకారంతో పార్టీని బలోపేతం చేసి రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో మెదక్ నియోజకవర్గ అభ్యర్థిని గెలిపించేందుకు కృషి చేస్తామన్నారు.

# మేము ఎవరికి వ్యతిరేకం కాదు

మేయిన్ పేజీ తరువాయి..

సంవత్సరాల్లో మీ గొంతు ఎందుకు మాట్లాడలేకపోయిందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సకల జనుల సర్వే రిపోర్ట్ ఎందుకు బయటపెట్టలేదు? మీరు ఎప్పుడైనా మీ పార్టీ ఇంటర్నల్ మీటింగ్ లో అడిగారా?.. నిన్న సలహాలు సూచనలు ఇవ్వమంటే.. ఎంత సేపు విమర్శలు చేసే ఆలోచనతో పోతున్నారు.. అనుమానాలు పక్కన పెట్టి ఇప్పటికే కుల గణన జరిపిన అయా రాష్ట్రాల నుంచి తెలుసుకోవాలి అని ఆయన చెప్పుకొచ్చారు. జనగణన సర్వే 100 శాతం ప్రయోజనం జరిగే విధంగా ముందుకు పోతాం.. నిధుల కొరత లేదు.. ఎలాంటి అనుమానం అవసరం లేదు.. మురళీదర్ రావు కమిషన్ లో విద్యార్థి దశగా ఉన్నప్పటి నుండే దీనిపై ఉద్యమించాం.. పార్లమెంట్ లో బిల్లు ఆమోదం పొందే వరకు మేము ఉన్నామని పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.ఇక, కులగణన 1931లో చేసిన తరువాత 2011లో మన్మోహన్ సింగ్ నాయకత్వంలో జరిగింది అని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పుకొచ్చారు. ఆ తరువాత ఇప్పుడే కుల గణన జరుగుతుంది.. భవిష్యత్ లో ఫిబ్రవరి 16 మరో చారిత్రాత్మక ఘట్టం.. మా పార్టీ నాయకత్వం అన్ని రకాలుగా సహకరించారు.. మేధావులు ఎవరైనా సలహాలు సూచనలు చెప్పాలి.. ఇది కాంగ్రెస్ పార్టీ నిర్ణయం అమలు చేసి తీరుతాం.. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు అమలు చేశాం.. ఇది కూడా నా డిపార్ట్మెంట్ పరిధిలో కులగణన తీర్మానాన్ని ప్రవేశపెట్టాం అని ఆయన చెప్పారు. బలహీన వర్గాలకు ఇచ్చిన హామీలు అన్ని నెరవేరుస్తామని.. ఎంబీసీ కోసం గత ప్రభుత్వం వెయ్యి కోట్లు ఇచ్చి రూపాయి కూడా విడుదల చేయలేదు.. మున్నరు కాపు, ముదిరాజ్, యాదవ్, పద్మశాలిలకి ప్రత్యేక సంస్థ ఉండడానికి కృషి చేస్తాం.. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఒక్కోటి చేస్తామన్నారు. సర్కార్ వచ్చి 70 రోజులు కాలేదు.. ఎవరు ఆందోళన చెందవద్దు.. సకల జనుల సర్వే రిపోర్ట్ సభ ముందుంచాలని పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు.



కాగా తెలంగాణ శాసనసభ శుక్రవారం ఓ చరిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. జనాభా దామాషా ప్రకారం తమ వాటా తమకు కల్పించాలంటూ బీసీ వర్గాలు దశాబ్దాలుగా చేస్తున్న డిమాండ్ల మేరకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. గత అసెంబ్లీ ఎన్నికల వేళ.. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చెప్పినట్లు 'ఎంత జనాభాకు.. అంత వాటా' విధానానికి కట్టుబడిన తెలంగాణలోని రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో సమగ్ర కులగణన చేపట్టాలని ప్రభుత్వం తీర్మానాన్ని ప్రవేశపెట్టింది. బీసీ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రవేశపెట్టిన ఈ తీర్మానానికి శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. రాష్ట్రంలోని ప్రజలందరి వాస్తవ స్థితిగతులు, వారి వివరాలను శాస్త్రీయంగా సేకరించేందుకు, ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ అవకాశాల ప్రణాళికలను రూపొందించడానికి వీలుగా ఈ కులగణనను చేపట్టనున్నారు. భారత రాజ్యాంగంలోని 15(4), 16(4) (5) ప్రకారం బీసీలకు విద్య- ఉద్యోగాల్లో కల్పించిన రిజర్వేషన్లను సక్రమంగా అమలు చేయటానికి ఇది అత్యంత అవసరం. ఇప్పటి వరకు తెలంగాణలో ఏ కులాలకు విద్య, ఉద్యోగ రంగాల్లో ఏ మేరకు ప్రాతినిథ్యం ఉంది? ఏయే కులాలు వివక్షకు గురవుతున్నాయి? ఆయా కులాల్లోని అసమానతలు ఏ స్థాయిలో ఉన్నాయి? వంటి అంశాలు కులగణనతో స్పష్టంగా తెలుస్తాయి. ఇవన్నీ తెలియాలంటే.. ముందుగా కులాల వారీగా జనాభా, వారి వివరాలు తెలియాలి.మన రాజ్యాంగం పంచాయతీ రాజ్, మున్సిపల్ ఎన్నికల్లో బీసీలకు ఇచ్చిన రిజర్వేషన్లు అమలు కావాలంటే.. వార్డు మొదలు మండలం, మున్సిపాలిటీ వరకు అక్కడ జనాభా ఎంత? అందులో బీసీ జనాభా ఎంతో తెలియాలి. ఒకవేళ అక్కడ బీసీ జనాభా ఎక్కువ ఉంటే.. ఆ సీట్లను బీసీలకు కేటాయిస్తారు. కానీ.. చట్టబద్ధమైన కులగణన వివరాలు లేకపోవటంతో ప్రస్తుతం లాటరీ పద్ధతిలో బీసీలకు స్థానాలు కేటాయిస్తున్నారు. ఏ గ్రామ పంచాయతీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలను బీసీలకు కేటాయించాలి? ఏ మేరకు ఇవ్వాలనేదానిపై పలు కోర్టు కేసులూ నడుస్తున్నాయి. సమగ్ర బీసీ కులగణన జరిగితే.. ఈ తలనొప్పులన్నీ శాశ్వతంగా తప్పిపోతాయి. 1992లో వచ్చిన మండల్ కమిషన్ కేసులో సందర్భంగా సుప్రీంకోర్టు 11 మంది జడ్జిల రాజ్యాంగ ధర్మాసనం.. బీసీ కులాల ఆర్థిక, సామాజిక ప్రగతిని పరిశీలించి, వారిలో అభివృద్ధి చెందిన కులాలను బీసీ జాబితా నుంచి తొలగించాలని తీర్పు చెప్పింది. అది అమలు కావాలంటే.. కులాల వారీ జనాభా, ఆయా కులాల్లోని ఉద్యోగుల వాటా, విద్యావంతుల శాతం వంటి లెక్కలు తేలాలి. కనుక కులగణన అవసరమే. రిజర్వేషన్ల కేసులు సుప్రీంకోర్టు, హైకోర్టు ముందుకు వచ్చిన ప్రతిసారీ స్పష్టమైన కులగణన చేయాలంటూ ఆయా కోర్టులు కేంద్రానికి ఆదేశాలు ఇస్తూనే వచ్చాయి. ఇక.. 1992 మండల్ కేసు, 2006లో కేంద్ర విద్యాసంస్థల్లో రిజర్వేషన్లపై పెట్టిన కేసు, 2010లో పంచాయతీరాజ్ రిజర్వేషన్ల కేసు ఇలా పలు కేసుల విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు బీసీ కులాల లెక్కలు తేల్చాలని పేర్కొంది. దేశంలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో రిజర్వేషన్లు ఉన్నా.. కేవలం ఎస్సీ, ఎస్టీలకు కులగణన జరుగుతోంది. దీనివల్ల వారు తమ జనాభాకు అనుగుణంగా అన్ని రంగాల్లో రిజర్వేషన్లు పొందుతున్నారు. అటు.. కేంద్రంలో, రాష్ట్రాల్లో ఎస్సీ/ఎస్టీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేసి వారికోసం బడ్జెట్ కేటాయింపులు జరుగుతున్నాయి. కానీ.. బీసీల విషయంలో ఇది జరగటం లేదు. బీసీ జనాభా లెక్కలు బయటికొస్తే.. బీసీలకు ఆ వెసులుబాటు లభిస్తుంది. 1971 నాటి అనంతరామన్ కమిషన్, 1989 నాటి మండల్ కమిషన్ నివేదికల ఆధారంగా ఇన్నాళ్లుగా మనం బీసీలకు విద్య, ఉపాధి అవకాశాలను కల్పిస్తూ వస్తుండగా, గత 30 ఏళ్లలో బీసీల్లో వచ్చిన సామాజిక, ఆర్థిక, రాజకీయ ప్రగతి మీద సాధికారమైన లెక్కలేవీ లేవు. కనుక తాజా బీసీ గణన ఈ లోటును తీరుస్తుంది. దీనివల్ల అభివృద్ధి చెందిన బీసీ కులాలను జాబితా నుంచి తొలగించి, వెనకబడిన బీసీ కులాలకు న్యాయం చేయవచ్చు.

## సమగ్ర కుల గణనకు తెలంగాణ శాసనసభలో ఏకగ్రీవ ఆమోదం

**కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ నెరవేర్చింది**
**హుస్నాబాద్ లో సంబరాలు**
**మంత్రి పొన్నం ప్రభాకర్ కు శుభాకాంక్షలు**

హుస్నాబాద్, ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి):
తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోపాటు పొన్నం ప్రభాకర్ ఎన్నికల హామీలో భాగంగా సమగ్ర కుల గణన కార్యక్రమం చేపడతామని హామీ ఇవ్వడం జరిగింది. ఆ హామీలో భాగంగానే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మొదటి శాసనసభ సమావేశ కార్యక్రమంలోని స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కుల జనగణన బిల్లు అసెంబ్లీ లో ప్రవేశపెట్టడం జరిగింది. అన్ని రాజకీయ పార్టీలతో పాటు ఆమోదం తెలిపింది. నేటి రోజు ఒక్క చరిత్ర అని ఈ బిల్లు ప్రవేశ పెట్టే అవకాశం మన ప్రాంత ఎమ్మెల్యే రాష్ట్ర బీసీ మంత్రిగా పొన్నం కు ప్రభుత్వం



కల్పించడంపై స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు అంబేద్కర్ కూడలిలో టపాసులు కాల్చి స్వీట్ లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలియజేసుకోడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కు శ్రీనివాస్, కౌన్సిలర్ లు వల్లపు రాజు, పున్న లావణ్య సది, నాయకులు వద్దేపల్లి వెంకటరమణ, పూదరి శ్రీనివాస్, పెరమండ్ల నర్సాగౌడ్, పచ్చిమట్ల శ్రీనివాస్, పున్న సారయ్య, దొంతరబోయన శ్రీనివాస్, శ్రీకాంత్, హరీష్, సర్వర్, శ్రీనివాస్, సాయి, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ బాపు జన్మదిన వేడుకలు

**అల్లాదుర్గం ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి)**
తెలంగాణ ప్రధాత, ప్రజలు మెచ్చిన గొప్ప నాయకుడు తెలంగాణ బాపు బిఆర్ఎస్ ,అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు చిల్వేర్ గ్రామ బిఆర్ఎస్ నాయకులు ఘనంగా







జరుపుకున్నారు. పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కటు చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల తెలంగాణ కలను నిజం చేసి తెలంగాణ ప్రజలు మెచ్చిన గొప్ప పోరాట యోధుడు, ప్రజా నాయకుడు కెసిఆర్ అని, రాష్ట్రాన్ని , 10 ఏళ్లు అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి దేశంలోనే తెలంగాణను అగ్రభాగాన నిలిపిన మహా నేత అని కొనియాడారు. ఇంకా ఎన్నో పుట్టిన రోజులు జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు రవీందర్ మురళి, యేసు నర్సింలు యాదయ్య, బాల్ రాజ్ దుర్గయ్య,షబ్బీర్ పాపయ్య అశోక్ ,చంద్రయ్య సత్తయ్య, చెన్నయ్య చెంద్రప్ప, నాగన్న జనార్దన్ బాలయ్య, వెంకట్ గౌడ్ లడ్డు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు

రాయపోల్, ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి):
అనితర సాధ్యమైన తెలంగాణ రాష్ట్రాన్ని సాకారం చేయడంతో పాటు తెలంగాణను 9 ఏళ్లలో దేశంలో అభివృద్ధి, సంక్షేమంలో ముందు వరుసలో నిలిపిన ఘనతతెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ జెడ్పిటిసి లింగాయపల్లి యాదగిరి మండల కో ఆప్షన్ సభ్యులు పర్వేజ్ అహ్మద్ పేర్కొన్నారు. కేసీఆర్ 70వ జన్మదినోత్సవం సందర్భంగా రాయపోల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పేషెంట్లకు మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పుట్టినరోజు సందర్భంగా పండ్లు బ్రెడ్ పేషెంట్లకు అందజేశారు. అనంతరం పార్టీ శ్రేణులతో కలిసి పండ్లను పంపించేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 60 ఏళ్ల తెలంగాణ పోరాటంలో ఎవరికీ సాధ్యం కాని తెలంగాణ సాధన కేసీఆర్ అలుపెరుగని పోరాటంతో సాధ్యమైందన్నారు. తెలంగాణ సాధించడంతో పాటు నీళ్లు, నిధులు, నియామకాలు అందించిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందన్నారు. అధికారం శాశ్వతం కాదని, చేసిన పనులు జీవితాంతం తెలంగాణ ప్రజల గుండెల్లో నిలిచిపోయాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు మీద కేసీఆర్ పై దుష్ప్రచారం చేస్తుందని, నేడు తాగునీళు ,, సాగునీళ్లు, నాణ్యమైన కరెంటు, సంక్షేమ పథకాలు కేసీఆర్ చొరవతోనే సాధ్యమయ్యాయన్నారు. మండల ప్రజల పక్షాన కేసీఆర్కు జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ సాధించిన కేసీఆర్ తెలంగాణ జాతిపితగా చరిత్రలో నిలిచిపోయాడని బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ అన్నారు. భవిష్యత్లో బీఆర్ఎస్ అధికారంలోకి రావడం



ఖాయమన్నారు. కేసీఆర్ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని వారు కోరుకున్నారు. కార్యక్రమంలో జెడ్పిటిసి లింగాయపల్లి యాదగిరి మండల కోఆప్షన్ సభ్యులు పర్వేజ్ అహ్మద్ బి ఆర్ ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకులు మంతూరు బాగిరెడ్డి చింతకింది మంజూర్ మాదాస్ మురళి గౌడ్ గడ్డమీది రాజు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు వైద్య సిబ్బంది రోగులు తదితరులు పాల్గొన్నారు

## హుస్నాబాద్ లో క్రైస్తవులు శాంతియుత ర్యాలీ

మత ఘర్షణలు వద్దు.... శాంతి, సమాధానమే ముద్దు..
హుస్నాబాద్ నియోజకవర్గ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పాస్టర్ ఇస్సాక్

హుస్నాబాద్, ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి):
ఈనెల 13వ తేదీన హైదరాబాద్ కు అతి సమీపంగా ఉన్న శంకరాపల్లి మండలం జాన్వాడ అనే గ్రామంలో క్రైస్తవ మందిరంపై, దళిత విశ్వాసులపై




కొందరు మత చాంధసవాదులు చేసిన దాడిని నిరసిస్తూ శనివారం హుస్నాబాద్ లో క్రైస్తవులు శాంతియుత ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని మల్లె చెట్టు చౌరస్తా నుండి అంబేడ్కర్ చౌరస్తా వరకు మత ఘర్షణలు వద్దు శాంతి, సమాధానమే ముద్దు అంటూనిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ నియోజకవర్గ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పాస్టర్ ఇస్సాక్ మాట్లాడుతూ జాన్వాడ అనే గ్రామంలోని క్రైస్తవ ప్రార్థన మందిరం విషయంలో ఉన్నటువంటి ఓ చిన్న సమస్యను ఆసరాగా తీసుకొని కొంతమంది మతోన్మాదులు కావాలని అక్కడున్న దళిత క్రైస్తవులపై దాడికి దిగారని ఆరోపించారు. నిస్సహాయ స్థితిలో ఉన్న క్రైస్తవులు తల దాచుకోవడానికి చర్చిలోకి వెళ్లిన వదలకుండా తలుపులు పగలగొట్టి విచక్షణారహితంగా చిన్న పిల్లలు, వృద్ధులు, స్త్రీలు చివరికి వికలాంగులు అని కూడా చూడకుండా కర్రలు, రాడులు, బండరాళ్లతో 25 మందిని విపరీతంగా గాయపరిచారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందులో ముగ్గురు ఇప్పటికి ప్రాణాలతో పోరాడుతూ గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘటన ప్రజాస్వామ్యన్ని రాజ్యాంగాన్ని అగౌరవ పరిచే సంఘటన అని అభివర్ణించారు. భారతదేశంలో ఏ కులమైన ఏ మతమైనా అందరూ సమానమేనని, ఈ సంఘటనపై ప్రభుత్వం వెంటనే స్పందించి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తక్షణమే గాయాల పాలైన వారికి తగిన వైద్యం అందించి ధ్వంసమైన మందిరాన్ని పునర్నిర్మించాలని కోరారు. దీనికి కారకులైన వారిని చట్టపరంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అనంతరం స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో తహసిల్దార్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ నిరసన కార్యక్రమంలో హుస్నాబాద్ పాస్టర్స్ అసోసియేషన్ కార్యదర్శి సాల్మన్, చైర్మన్ మలాకి, ఉపాధ్యక్షుడు విజయ్ కుమార్, సలహాదారుడు మోజేస్, ప్రముఖులు, క్రైస్తవ యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత పాఠశాలలను సందర్శించిన డీఈవో శ్రీనివాస్ రెడ్డి

పది పరీక్షల్లో 100% ఉత్తీర్ణత సాధించాలి.. - విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలి
- ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి - ఉపాధ్యాయులు నిర్లక్ష్యంగా వివరిస్తే సహించేది లేదు
- జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి- రాయపోల్ మండలంలో డిఇఓ సుడిగాలి పర్యటన

**రాయపోల్ ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి ):**
పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు కష్టపడి చదివి 100% ఉత్తీర్ణత సాధించాలని జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల



పరిధిలోని మంతుర్ ప్రాథమిక పాఠశాల. అనాజిపూర్. రాయపోల్, రాం సాగర్,రామారం, మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులకు ఉపాధ్యాయులు బోధిస్తున్న పాఠ్యాంశాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఆయా ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పెడుతున్న మధ్యాహ్న భోజనం తీరును ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో పదవి తరగతి పరీక్షల్లో 100% ఉత్తీర్ణత సాధించి రాయపోల్ మండలాన్ని జిల్లాలోనే ఆదర్శంగా ఉండే విధంగా విద్యార్థులు ఉపాధ్యాయులు బోధించే పాఠాలను చక్కగా వినియోగించుకోవాలని. అలాగే పది విద్యార్థులకు ప్రత్యేకతలు నిర్వహించడం జరుగుతుందని వాటిని సద్వినియం చేసుకొని విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని పదో తరగతిలో 100% ఉత్తీర్ణత సాధించాలన్న లక్ష్యాన్ని నెరవేర్చాలని ఆయన సూచించారు. ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన వసతులు ఏర్పాటు చేయడం జరిగిందని. కార్పొరేట్ స్థాయికి దీటుగా ప్రభుత్వ పాఠశాలలో తరగతి గదుల్లో డిజిటల్ పాటలను బోధించడం జరుగుతుందన్నారు. సిద్దిపేట జిల్లాలో పదవ తరగతి పరీక్ష కేంద్రాలు 82 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని. ఇందులో సుమారు 13 వేలకు పైగా పరీక్షలకు హాజరవుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఆయా పాఠశాల అభివృద్ధి కోసం ప్రభుత్వం మంజూరు చేసిన మన ఊరు మనబడి ద్వారా వచ్చిన నిధులతో పాఠశాలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకోసం మన ఊరు మనబడి పనులు చేపట్టిన కాంట్రాక్టర్లు వాటిని వెంటనే పూర్తి చేయాలని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి మండల విద్యాధికారి నర్సమ్మ. మండల నోడల్ అధికారి సత్యనారాయణ. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి. సత్యనారాయణ రాజగోపాల్ రెడ్డి మంతూర్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు రాజశేఖర్ అనాజీపూర్ సంతోష్ ఆయా గ్రామాల ఉన్నత పాఠశాల ఆధ్యాపకులు గ్రామాలసీఆర్పీలు స్వామి గౌడ్ ఇల్లా గౌడ్ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు

## గురుబ్రహ్మ సతీష్ నాయర్‌కు నివాళులర్పించిన మున్సిపల్ చైర్‌పర్సన్



**కొత్తూరు ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి)** భక్తుల పాలిట దేవుడై, అశేష జనావళి మనసులను చురగొన్న గురుబ్రహ్మ శ్రీ శ్రీ శ్రీ సతీషన్ నాయర్ గురుస్వామి మృతి అయ్యప్ప భక్తులకు తీరని లోటు అని మున్సిపల్ చైర్ పర్సన్ బాతుకు లావణ్య దేవేందర్ యాదవ్,కౌన్సిలర్ మాదారం నరసింహ గౌడ్ విచారం వ్యక్తం చేశారు. శనివారం గురుస్వామి సతీష్ నాయర్ మృతి పట్ల కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని చౌరస్తాలో అయ్యప్ప భక్త కమిటీ ఆధ్వర్యంలో సతీష్ నాయర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంతోమందిని దైవభక్తి వైపు మళ్లించిన కారణజన్ముడు సతీష్ నాయర్ గురు స్వామి అని వారు కొనియాడారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని వేడుకున్నట్లు వారు చెప్పారు. నివాళులర్పించిన వారిలో దాసరి నరసింహ,దాసరి శ్రీను, వీరమని శ్రీను ముదిరాజ్, చిన్నారెడ్డి,కొబ్బరి బోండాల నరేష్, రాజు చారి, రాజు గౌడ్, సత్యం, మేకల రాఘవేందర్ యాదవ్, నవీన్ యాదవ్, బాలు, తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ పుట్టినరోజును పురస్కరించుకొని పూజలు చేసిన ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 17(ప్రజా జ్యోతి )** బీఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సార్ పుట్టినరోజును పురస్కరించుకొని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్టపై గల శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి వారికి ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజు పూజలు చేశారు. కేసీఆర్ సార్ ఆరోగ్యాంగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు

– తహశీల్దార్ బిక్షపతి



**ప్రజాజ్యోతి/పటాన్ చెరు** ప్రభుత్వ భూములు ఎవరైనా ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిన్నారం తహశీల్దార్ బిక్షపతి తెలిపారు ఆర్ ఐ జయప్రకాష్ నారాయణ్ తో కలిసి శనివారం రోజు ఆయన మండలంలోని ప్రభుత్వ భూములను పరిశీలించారు కాజిపల్లి గ్రామ శివారులో ఉన్న 181 సర్వేనంబర్ లో జర్నలిస్టుల కు కేటాయించిన ప్రాంతాన్ని పరిశీలించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం చేస్తే ఉపేక్షించేది లేదని తెలిపారు చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు

## రేణుకా చౌదరిని కలిసిన బండి రమేష్



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి) :** కేంద్ర మాజీ మంత్రివర్యులు గరపాటి రేణుకా చౌదరి ని అఖిల భారత కాంగ్రెస్ కమిటీ తెలంగాణ రాష్ట్రం నుంచి రాజ్యసభకు ఎంపిక చేసిన సందర్భంగా శనివారం కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్, రేణుకా చౌదరి ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలసి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ తరపున పుష్పగుచ్చాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ ఎ బ్లాక్ ప్రెసిడెంట్ నాగిరెడ్డి, బి బ్లాక్ ప్రెసిడెంట్ తూము వేణు, ఇతర సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చున్ను పాషా, గోపాల్ రెడ్డి, యాదగిరి, నయీమ్, రమేష్, అస్లాం, నరేష్ తదితరులు పాల్గొని రేణుక చౌదరి గారిని అభినందించడం జరిగింది.

## కూకట్‌పల్లి డివిజన్ ఏసిపి శ్రీనివాసరావుకి అభినందనలు తెలిపిన కాంగ్రెస్ నేతలు



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి డివిజన్ ఏసిపిగా పదవి బాధ్యతలు స్వీకరించిన కాపుగంటి శ్రీనివాస్ రావుని శనివారం కూకట్ పల్లి కి చెందిన పలువురు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాక్షలు తెలిపిన వారిలో కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శేరి సతీష్ రెడ్డి, సంజీవరావు, అనిల్ రెడ్డి, గడ్డమీది రవి సాగర్, నాగ మహేష్, అనిల్ రాజ్, బాబు,మోయి, అక్బర్ ,రాజు, నరసింహారెడ్డి, నితీష్ గౌడ్ తదితరులు ఏసిపిని కలిసిన వారిలో ఉన్నారు.

## తెలంగాణ రాష్ట్ర తొలి సీఎం కెసిఆర్‌కి హార్దిక జన్మదిన శుభాకాంక్షలు

– కార్పొరేటర్ పగుడాల శిరీష బాబురావు




**కూకట్‌పల్లి, ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి) :** దశాబ్దాల వివక్ష నుంచి తెలంగాణకు విముక్తి కల్పించిన కారణజన్ముడు, అపర భగీరథుడు, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 70 వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా శనివారం స్థానిక కార్పొరేటర్ పగుడాల శిరీష బాబురావు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ బాలాజీనగర్ డివిజన్ యొక్క బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులతో కలిసి కేక్ కటింగ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఉద్యమ కాలమైన పరిపాలన ప్రస్థానమైన నిత్యం తెలంగాణని స్వాసించిన నాయకుడు, రాష్ట్ర ప్రయోజనాల కోసం ఢిల్లీ గద్దెనే ఎదిరించి ఆత్మగౌరవ పతాక ఎగురవేసిన దక్షకుడు, హక్కులకు, వాటాలకు అన్యాయం జరిగితే పోరు గలమై గర్జించే తెలంగాణ జాతిపిత కెసిఆర్ ఆ భగవంతుడు చల్లగా చూడాలని ప్రార్థిస్తున్నామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శ్రీ పగుడాల బాబురావు, డివిజన్ అధ్యక్షులు సిహెచ్ ప్రభాకర్ గౌడ్, డివిజన్ కార్యదర్శి వెంకటేష్ చౌదరి , ఎట్టయ్య, డా.వెంకట్రావు, అంజిరెడ్డి, ముత్యపాక శ్రీనివాస్, సుభాష్ గౌడ్, సురేష్ గౌడ్, రమణ, అనిల్ కుమార్, జస్వంత్, బండి ప్రభు, భాస్కర్ రావు, నరసింహ, బాలకృష్ణ, రమేష్, బండి సుధ, సావిత్రి, లలిత, శారద తదితరులు పాల్గొన్నారు.

## మేడారం సైకిల్ యాత్ర పోస్టర్ ఆవిష్కరణ



**బాలానగర్, ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం అభయ హస్తం 6 గ్యారెంటీలను ప్రచారం చేస్తూ హైదరాబాద్ నుండి మేడారం సమ్మక్క సారలమ్మ జాతర స్థలం వరకు సీనియర్ జర్నలిస్టు పొన్నాల గౌరీశంకర్ (సంత్ స్వామి) సైకిల్ యాత్ర శనివారం చేపట్టినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఐ %డ% పిఆర్ కమిషనర్ హన్మంత రావు ప్రత్యేక సంచికను, ఐ %డ% పి ఆర్ జెడీలు జగన్, శ్రీనివాస్, డిడీలు మధుసూదన్, హాష్మీ తదితరులు పోస్టర్ ను ఆవిష్కరించారు. ప్రతి రెండేళ్లకోసారి జరిగే మేడారం జాతరకు తప్పకుండా సైకిల్ యాత్ర చేస్తున్నానని గౌరీశంకర్ వెల్లడించారు. మానవత్వంతో ఆలోచించే ప్రజా ప్రభుత్వం అభయహస్తం ఆరు గ్యారెంటీలను అమలు పరచడానికి పూనుకోవడం సంతోషకరమని అన్నారు. ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు, జర్నలిస్టుల సహకారంతో తాను ఈ సైకిల్ యాత్ర నిర్వహిస్తున్నానన్నారు. మేడారం సైకిల్ యాత్ర విషయమై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దామోదర రాజ నర్సింహ, కొండా సురేఖ, ధనసరి అనసూయ (సీతక్క) తదితరులను కలిసి వివరించినట్లు గౌరీశంకర్ తెలిపారు. అదేవిధంగా ప్రజలందరికీ ఉచిత విద్య, ఉచిత వైద్యం అందించే దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని సీనియర్ జర్నలిస్టు పొన్నాల గౌరీశంకర్ (సంత్ స్వామి) కోరారు.

# ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి

– కూకట్‌పల్లి నియోజకవర్గం ఇంచార్జీ బండి రమేష్



**బాలానగర్, ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి) :** బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన సామాజిక దార్శనికుడు మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి కూకట్ పల్లి నియోజకవర్గం ఇంచార్జీ బండి రమేష్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తరతరాలుగా అణిచివేతకు గురైన బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి వారి సాధికారిత కోసం కృషిచేసిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని, భారతదేశంలో కుల వివక్షకు వ్యతిరేకంగా కోట్లాది ప్రజానీకం కోసం అంటరాని ప్రజల హక్కుల కోసం పోరాడిన జ్యోతిరావు పూలే జీవితం ప్రపంచానికే ఆదర్శం అన్నారు. విద్య, వివక్ష, పేదరికం, ఆర్థిక సమానత్వం నిర్మూలించడానికి పూలే ఎంతో కృషి చేశారని, సమాజం విద్యాపరంగా ఎదిగినప్పుడే అభివృద్ధి చెందుతుందని కాంక్షించిన దూరదృష్టి కలిగిన సామాజిక తత్వవేత్త అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షుడు పటోళ్ల నాగిరెడ్డి. బాలానగర్ డివిజన్ ప్రెసిడెంట్ ప్రసన్న కుమార్, గ్రేటర్ హైదరాబాద్ మాజీ సంయుక్త కార్యదర్శి అశోక్ చారి, చిటకోరు కృష్ణ, నరేష్,అరుణ్, రవి తదితరులు పాల్గొన్నారు.

## "రెడీమిక్స్ లారీ డ్రైవర్‌కి న్యాయం చేసిన"

# బిఆర్ఎస్ కేవి రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్



**కూకట్‌పల్లి, ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి) :** బొల్లారం మున్సిపల్ పరిధిలోని బొల్లారం ఇండస్ట్రీ ఏరియా "రెడీ మిక్స్"లారీ ఓనర్ శ్రీనివాస్ రెడ్డి దగ్గర హుస్సేన్ అనే వ్యక్తి డ్రైవర్ గ గత కొన్ని సంవత్సరాలుగా అతను పని చేయడం జరుగుతుంది. డ్రైవర్ హుస్సేన్ కొన్ని అనువార్య కారణాలవల్ల డ్రైవర్ డ్యూటీ మానేశాడు. హుస్సేన్ కు రావలసిన గత సంవత్సరం డిసెంబర్ నెల వేత్తనం ఇవ్వాల్సి ఉండగా లారీ ఓనర్ శ్రీనివాస్ రెడ్డి, వేత్తనం ఇవ్వకుండా దుర్భాషలాడి అతని బెదిరించి పంపించేవాడు అతనికి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి డ్రైవర్ల ద్వారా తెలుసుకొని బిఆర్ఎస్ కెవి రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ అతని కార్యాలయం వద్దకు వెళ్లి హుస్సేన్ కు జరిగిన అన్యాయం చెప్పుకున్నాడు. వెంటనే స్పందించిన రవిసింగ్ హుటాహుటిన రెడీమిక్స్ ఓనర్ శ్రీనివాస్ రెడ్డి దగ్గరికి వెళ్లి హుస్సేన్ కు రావలసిన వేత్తనం గురించి మాట్లాడి, డ్రైవర్ హుస్సేన్ కి ఇప్పించాడు. హుస్సేన్ మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ చారి, మనోజ్ కుమార్, అనిల్, సుదర్శన్, జగన్, తదితరులు పాల్గొన్నారు.

## గురుస్వామి సతీష్ నాయర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన

# ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, అయ్యప్ప భక్త బృందం



**కొత్తూరు ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి)** అతి పవిత్రమైన అయ్యప్ప భక్తి మార్గాన్ని చూపించి సమాజంలో ఆధ్యాత్మికతను పంచిన గురుస్వామి శ్రీశ్రీశ్రీ సతీషన్ నాయర్ మృతి పట్ల కొత్తూరు మండలంలోని కొడిచర్ల గ్రామంలో ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు రవీందర్ రెడ్డి,అయ్యప్ప భక్త బృందం ఆధ్వర్యంలో గురుబ్రహ్మ సతీష్ నాయర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో దశరథ్ చారి, బాలకృష్ణారెడ్డి, సురేందర్ రెడ్డి, వెంకటేష్, బ్రహ్మచారి, శ్రీధర్, నరేందర్ రెడ్డి,మోహన్ రెడ్డి, నరసింహారెడ్డి, మాణిక్యం రెడ్డి, రఘు,చంద్రశేఖర్ రెడ్డి, మహేష్, కొడిచెర్ల అయ్యప్ప భక్త బృందం సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన

# జడ్పీ వైస్ చైర్మన్ ప్రభాకర్ ఎంపీపీ రవీందర్ గౌడ్



**ప్రజాజ్యోతి/పటాన్ చెరు** మండలంలో జిన్నారం, వావిలాల,నల్తూరు,మాధారం,ఊట్ల,మంగంపేట్,పలు గ్రామాలలో జడ్పీ వైస్ చైర్మన్ ఎంపీపీ రవీందర్ గౌడ్ ఇరువురు కలిసి జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన 2 కోట్ల 50 లక్షల నిధులతో సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరగా పనులు పూర్తి చేయాలని, ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో యం పి డి ఓ అరుణ రెడ్డి, జాతీయ ఉపాధి హామీ అధికారి రాం మోహన్, ఎంపీటీసీ జానాబాయ్, కోరబోయినా లావణ్య నరేశ్,సురేందర్ గౌడ్, వడ్డే క్రిష్ణ, శ్రీకాంత్ రెడ్డి,నరేందర్ గౌడ్,జనార్ధర్, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు,.

## గురుబ్రహ్మ సతీష్ నాయర్ మృతి పట్ల సంతాపం

# తెలియజేసిన పెంజర్ల అయ్యప్ప స్వామి భక్తులు



**కొత్తూరు ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి)** అందరిలో ఆధ్యాత్మిక భావన పెంపొందిస్తూ ఎందరో అయ్యప్ప స్వామి భక్తులకు మార్గదర్శకాలుగా నిలిచి వేల మంది శిష్యులకు గురుబ్రహ్మగా నిలిచిన పాల్మాకుల వాస్తవ్యులు గురుస్వామి శ్రీ శ్రీ శ్రీ సతీష్ నాయర్ మృతి పట్ల పెంజర్ల గ్రామ అయ్యప్ప భక్తులు గ్రామ పెద్దలు సంతాపం తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..అందరి గుండెల్లో చోటు సంపాదించిన గురుస్వామి కుటుంబానికి ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకుంటూ వారి ఆత్మకు శాంతి కలగాలని వారు కోరారు. నివాళులు అర్పించిన వారిలో నందిగామ సుధాకర్,వనం బాలరాజ్, దేశాల జైపాల్,కుమ్మరి పోచయ్య,మామిడి రాజేందర్ రెడ్డి,ఎక్కల సురేందర్,వనం రాజు,నందిగామ అనిల్,దేశాల ఎల్లయ్య,తదితరులు సంతాపం తెలియజేశారు.

# బలహీన వర్గాల అభివృద్దే కాంగ్రెస్ ధ్యేయం

– కాంగ్రెస్ పార్టీ ఎంపిటిసి బొమ్మ అరుణ అంజయ్య గౌడ్

– కమ్మదనంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**నందిగామ, ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో బలహీన వర్గాల బలోపేతం కోసమే కుల గణన చేపడుతున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం హర్షణీయమని, బలహీన వర్గాల అభివృద్దే కాంగ్రెస్ ధ్యేయం అని కమ్మదనం గ్రామ ఎంపిటిసి బొమ్మ అరుణ అంజయ్య గౌడ్ తెలిపారు. శనివారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీసీ కులగనల పట్ల ఆనందం వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కులగనన తీర్మానంపై సభలో కూడా మాట్లాడి ఆకట్టుకోవడం ఎంతో సంతోషకరమని అన్నారు. రాష్ట్రములో ఏ సామాజిక వర్గానికి చెందిన వారు ఎంతమంది ఉ న్నారు.. వారి ఆర్థిక పరిస్థితి ఏంటీ.. ఆయా సామాజిక వర్గాల్లో ఆర్థిక, విద్య, ఉపాధి అవకాశాలు ఎలా ఉ న్నాయి అనే పూర్తి వివరాలతో త్వరలోనే సర్వే నిర్వహిస్తున్నట్లు సీఎం ప్రకటించడం హర్షనీయమని పేర్కొన్నారు. దీని ద్వారా బలహీన వర్గాలకు మరింత ప్రయోజన కరంగా సంక్షేమ పథకాలు అమలు చేయొచ్చని స్పష్టం చేశారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో చేసిన సమగ్ర కుటుంబ సర్వే వివరాలు.. పదేళ్లు దాటినా బయటపడలేదని.. పదేళ్లుగా దాచుకున్నారంటూ వారు ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి నిజమైన ప్రజాపాలనాన్ని బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి చేస్తున్న కృషిని వారు అభినందించారు ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే వీళ్ళ పల్లి శంకర్ కూడా వారు ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు.

## గార్మి ఉత్సవాలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి

**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 17(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 డివిజన్ గాజులరామారం ఎన్టీఆర్ నగర్లో మోహిన్ ఏర్పాటు చేసినటువంటి గార్మి ఉత్సవాలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి ఈ కార్యక్రమంలో 125 డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంజీవరెడ్డి, దండే రాజు , సంజు , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లాల్ మహమ్మద్, బేకరీ గడ్డ ప్రెసిడెంట్ గఫర్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు లాయక్ మరియు తదితరులు పాల్గొనడం జరిగినది.



# అరుదైన వ్యాధులపై అవగాహన కోసం 25న '7కె రన్'

## – ఓఆర్‌డీఐ ఆధ్వర్యంలో 'రేస్ ఫర్-7' రన్

**హైదరాబాద్, ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి) :** ఆర్గనైజేషన్ ఫర్ రేర్ డిసీజెస్ ఇండియా(ఓఆర్‌డీఐ) తన వార్షిక ఫ్లాగ్ షిప్ ఈవెంట్ 'రేస్ ఫర్ 7'ను ఫిబ్రవరి 25న హైదరాబాద్ తో పాటు దేశంలోని 14 నగరాల్లో నిర్వహించ నున్నట్లు ఓఆర్‌డీఐ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రసన్న కుమార్ షిరోల్ శనివారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అరుదైన వ్యాధులపై అవగాహన పెంచడం, రోగులకు, వారి కుటుంబాలకు జాతీయ, అంతర్జాతీయ వనరులను అందుబాటులోకి తేవడం, ఈ ప్రక్రియలో వారికి సాధికారత కల్పించడం 7 కి.మీ మారథాన్ ప్రధాన లక్ష్యం అన్నారు రేస్ ఫర్ 7. బెంగళూరులో 2016లో ప్రారంభమై దేశ వ్యాప్తంగా విస్తరించిందన్నారు.




# సిఎంఆర్ఎఫ్ ఎల్ఓసి అందజేసిన మంత్రి దామోదర



**మునిపల్లి ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి)** మునిపల్లికి చేందిన బి సందీప్ కు శనివారం నాడు ఒక్క లక్ష యాభై వేల సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసిని రాష్ట్ర ఆరోగ్య శాఖ మాత్యులు శ్రీ దామోదర రాజనర్సింహ అందజేశారు. గత ఆరు నెలల క్రితం గ్రామానికి చెందిన తన ఇంట్లో ఎలక్ట్రికల్ పనిచేస్తుండగా రంపము చేయిపై పడటంతో నరాలు తెగిపోయాయి. దీనితో అతనికి ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు.అక్కడ పూర్తిగా నయం కాకపోవడంతో హైదరాబాదులోని నిమ్స్ ఆసుపత్రిలో చేర్పించారు. చేయాల్సిందిగా సూచించారు. సీఎంఆర్ కింద దరఖాస్తు చేసుకున్నాడు. దరఖాస్తు పరిశీలించిన అనంతరం సగం సగం డబ్బులు ప్రభుత్వం మిగతా సగం నీమ్స్ ఆసుపత్రి భరించాల్సిందిగా ప్రభుత్వం తరఫున ఎల్ఓసి అందజేశారు ఈ సందర్భంగా మంత్రి దామోదర్ శనివారం నాడు సందీప్ కు ఎల్ వో సీనీ అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు నరేందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# వెల్జాల్ గ్రామంలో కెసిఆర్ జన్మదిన వేడుకలు

## ముఖ్య అతిథిగా సిఎల్ శ్రీనివాస్ యాదవ్



**(ప్రజా జ్యోతి ఫిబ్రవరి17/ తలకొండపల్లి)** తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ ఎంపీపీ.సిఎల్ శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో స్వరాష్ట్రాన్ని సాధించిన కారణజన్ముడు, సాధించిన రాష్ట్రాన్ని 10 ఏండ్లలోనే దేశానికి ఆదర్శంగా నిలిపిన దార్శనికుడు,బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు వెల్జాల్ గ్రామపంచాయతీ ప్రాంగణంలో కార్యకర్తల సమక్షంలో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్ష ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన కారణజన్ముడు కల్వకుంట్ల చంద్ర శేఖర్ రావ్ 70వ జన్మదిన శుభాకాంక్షలు. ఆరోగ్యంగ్గా నిండునూరేళ్ళు జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా పరిషత్ కో ఆప్షన్ మూజీబూర్ రహేమాన్,రైతు సంఘం అధ్యక్షుడు,నరేందర్ గౌడ్,గ్రామ బీ.ఆర్.ఎస్ అధ్యక్షుడు. శ్రీకాంత్ యాదవ్ నాయకులు యాదయ్య, విజయ్ కుమార్,శ్రీరామ్,శ్రీను,జంగయ్య,రమేష్ యాదవ్,మోహన్ లాల్,సుధాకర్,గోవర్ధన్ గౌడ్,శ్రీశైలం యాదవ్,వెంకటయ్య,గోద ఆంజనేయులు,అభిలాష్ గౌడ్,శ్రీశైలం, విజయ్ యాదవ్, రాజు, జగన్, లింగం, రవి, వినోద్ ,కృష్ణయ్య, సాయి ,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న రోడ్డు మరమ్మతుల పనులు



**మునిపల్లి ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి)** జాతీయ రహదారి 65 కంకుల్ చౌరస్తా నుండి రాయికోడ్ చౌరస్తా వరకు మంజూరైన ఆర్ అండ్ బి తార రోడ్డు పనులు కొనసాగుతున్నాయి. కంకోల్ చౌరస్తా నుండి రాయికోడ్ వరకు రోడ్డు ప్యాచ్ వర్క్ పూర్తిచేసి అవసరమైన చోట తారు రోడ్డు వేస్తున్నారు. దీంతో గత పది సంవత్సరాల నుండి గుంతల రోడ్డుతో తీవ్ర సమస్యలు, ప్రమాదాలు ఎదుర్కొంటున్న ప్రజలు ప్రస్తుతం పనులు చురుకుగా జరుగుతుండటంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు పనుల్లో గతంలో లాగా నాసిరకం మెటీరియల్ వాడకుండా నాణ్యమైన కంకర ,డాంబర్ తదితర వస్తువులను నిబంధనల మేరకు వాడాలని దీర్ఘకాలం పాటు రోడ్డు పాడవకుండా చూడాలని సంబంధిత కాంట్రాక్టర్లకు, ప్రభుత్వ అధికారులకు ప్రజలు కోరుతున్నారు.

# గురుబ్రహ్మ శ్రీశ్రీశ్రీ స్వామి సతీష్ నాయర్ ఇకలేరు




**నందిగామ, ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి):** మాల ధారణతో భక్తులు అందరిని క్రమశిక్షణతో ముందుకు నడిపించి.. అతి పవిత్రమైన అయ్యప్ప భక్తి మార్గాన్ని చూపించి.. సమాజంలో ఆధ్యాత్మికతను పంచి.. అందరిలో దైవత్వాన్ని పెంచి.. దశాబ్దాల కాలంగా అయ్యప్ప సేవలో తరించి ప్రజల అందరి గురుస్వామిగా.. గురుబ్రహ్మగా ఆధ్యాత్మిక సేవలు అందిస్తూ అందరిచేత దైవంగా కీర్తించబడిన శ్రీశ్రీశ్రీ స్వామి సతీష్ నాయక్ గురుస్వామి అయ్యప్ప సన్నిధికి చేరుకున్నారు. వారు మరణించారని చెప్పడానికి చింతిస్తున్నాం. అందరినీ కన్నీటి సాగరంలో ముంచి భగవంతుడి సన్నిధికి చేరుకున్న మీకు ఆ భగవంతుడు ఆత్మ శాంతిని కలిగించాలని, స్వర్గప్రాప్తి కలిగించాలని.. మీ కుటుంబానికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకుంటూ.. కన్నీటి నివాళితో శ్రద్ధాంజలి ఘటిస్తున్న గత కొంతకాలంగా అనారోగ్యంతో తీవ్ర అస్వస్థతకు లోనైన సతీష్ నాయర్ స్వామి ఈరోజు మరణించినట్టు భక్తులు మీడియాకు తెలిపారు.

# అభివృద్ధి పనులను పరిశీలించిన ఎంపీపీ కొప్పు సుకన్య భాష

## – రూ. 45 లక్షల నిధులతో సిసి రోడ్డు



**యాచారం, ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి):** మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నిలిపేందుకు అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి పనుల్ని కొనసాగిస్తున్నామని ఎంపీపీ కొప్పు సుకన్య భాష అన్నారు. శనివారం యాచారం గ్రామపంచాయతీలో పరిధిలో ఎన్ఆర్ఈజిఎస్ ద్వారా మంజూరైన నిధులు రూ. 45 లక్షల వ్యయంతో నిర్మించ తలపెట్టిన సిసి రోడ్డు పనులను ఎంపీపీ సుకన్య.. స్థానిక అధికారులతో కలిసి పరిశీలించారు. ఎంపీపీ మాట్లాడుతూ.. మండలంలో అన్ని గ్రామాల మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత వహిస్తూనే సిసి రోడ్లు, యూజీడీలు ఇతర అభివృద్ధి పనులలతో గ్రామాలు మరింతగా పురోగమిస్తున్నాయని అన్నారు. సిసి రోడ్డు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్లకు సూచించారు. గ్రామాలు అభివృద్ధి దశలో పురోగమించడానికి అన్ని రకాల చర్యలు చేపడుతున్నామని ఎంపీపీ అన్నారు. గ్రామాల్లో ప్రత్యేక అధికారులు ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈ ఉస్మాన్, పంచాయతీ కార్యదర్శి తిరుపతయ్య ఇతరులు ఉన్నారు.

# నూతన సిఐ శంకర్ కుమార్, తహసిల్దార్ అయ్యప్పకు సన్మానం



**యాచారం, ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి):** ఇటీవల బదిలీపై వచ్చి నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సిఐ శంకర్ కుమార్ ను, తహసిల్దార్ అయ్యప్పను శనివారంజిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల భాస్కర్ ఇతరులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు. శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలని మండలంలోని రైతుల సమస్యలు పరిష్కరించాలని సిఐ, తహసిల్దార్ ను భాస్కర్ కోరారు. అధికారుల విధి నిర్వహణలో తమ సహకారం ఉంటుందని పేర్కొన్నారు. సిఐని తహసిల్దార్ ను సన్మానించిన వారిలో రెడ్డి వెంకటరెడ్డి, లక్ష్మీనరసింహారెడ్డి, బిక్షపతి గౌడ్, యాదయ్య ఉన్నారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి జన్మదిన వేడుకలు

## శుభాకాంక్షలు తెలిపిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జ్యోత్స్నా శివా రెడ్డి



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి) :** మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు ఆయన నివాసంలో ఘనంగా జరిగాయి. ఆయన జన్మదినం సందర్భంగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, కొంపల్లి మున్సిపల్ కౌన్సిలర్ జ్యోత్స్నా శివా రెడ్డి ఆయన నివాసంలో కలిసి కేక్ కట్ చేయించి, శాలువాతో సత్కరించి, పుష్ప గుచ్చం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జ్యోత్స్నా శివా రెడ్డి మాట్లాడుతూ మేడ్చల్ నియోజకవర్గం ప్రజలకు అన్నా అంటే నేనున్నానని ప్రజలకు భరోసా ఇచ్చిన వ్యక్తి సుధీర్ రెడ్డి అని అన్నారు. ఆయన నిండు నూరేళ్ళు సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో తులతూగాలని ఆ భగవంతున్ని ప్రార్థించారు.

# దళిత క్రైస్తవులపై ఆర్ఎస్ఎస్ దాడులు ఖండిస్తున్నాం

– క్రిస్టియన్ డెమోక్రటిక్ మూవ్మెంట్




**హైదరాబాద్, ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి) :** మెథడిస్ట్ చర్చ్ సంఘ సభ్యులైన దళిత క్రై స్తవులపైన జరిగిన అమానుష దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని క్రిస్టియన్ డెమోక్రటిక్ మూవ్మెంట్ వ్యవస్థాపక అధ్యక్షుడు పిఏ.మెల్కిసెడెక్ అన్నారు. ఈ మేరకు బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా, శంకర్ పల్లి మండలం, జన్వాడ గ్రామంలో చర్చి సభ్యులపై అదే గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, కొంతమంది ఆర్.యస్.యస్‌కు చెందిన కార్యకర్తలు కలిసి ముందస్తు పథకంతో కర్రలతో, ఇనుప రాడ్లతో, రాళ్ళతో విచక్షణా రహితంగా దాడులు చేయడం దారుణమన్నారు. మహిళలు, పిల్లలు, పెద్దలు అనే తేడా లేకుండా విచక్షణ రహితంగా, భయాందోళనలు సృష్టించి దాడిచేయడం అమానుష చర్య అన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ఈ తరహా మతోన్మాద చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ దాడులకు బాధ్యులైన అందరిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. క్రైస్తవులకు రక్షణ కల్పించే విషయంలో త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు డీజీపీలను కలిసి వివరిస్తామన్నారు. ఈ సమావేశంలో ఆర్గనైజింగ్ సెక్రెటరీ రెవ రేనాల్డ్ వెస్లీ, ఆర్గనైజర్ ఖురేషీ, సురేష్, జాన్ మాథ్యూస్ ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

# స్వేచ్ఛ తెలంగాణ ఆధ్వర్యంలో 'స్వేచ్ఛ గొంతుక' ప్రాజెక్ట్ అభివృద్ధి

– ఇది ఒక తెలుగు వాయిస్ అసిస్టెంట్

– కంప్యూటర్లు ఫోన్లలో తెలుగు భాషలో మనుషులు వలె మాట్లాడేలా శిక్షణ




**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి17 (ప్రజాజ్యోతి):** తెలుగు భాషలోని స్థానిక యాసలను సంగ్రహించాలన్న ఉద్దేశంతో స్వేచ్ఛ తెలంగాణ స్వేచ్ఛ గొంతుక ప్రాజెక్ట్ ను రూపొందించింది. స్వేచ్ఛ తెలంగాణ సంస్థ మొట్టమొదటి సారి తెలుగు ఆపరేటింగ్ సిస్టమ్, ఏఐ చందమామ కథలను రూపొందించింది. ఇది రెండో ప్రయత్నం. తెలుగు వాయిస్ అసిస్టెంట్‌ను అభివృద్ధి చేయడానికి, ప్రజా భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికి ఈరోజు ఏఐ తెలుగు కచేరీ గచ్చిబౌలి లో నిర్వహించారు. గాయకుడు, స్వరకర్త రామ్ మిరియాల కచేరీలో పాడతారు. స్వేచ్ఛ గొంతుక ప్రాజెక్ట్ అనేది తెలుగు భాషలో కంప్యూటర్లు, ఫోన్లు మనుషుల్లా మాట్లాడేలా శిక్షణ ఇచ్చే కార్యక్రమం. ఫిబ్రవరి 2024 చివరి నాటికి పది వేల గంటల వాయిస్ డేటాను సేకరించే లక్ష్యంతో ఉంది. ఎవరైనా తమ వాయిస్‌ని ఇవ్వవచ్చు, తెలుగులో తదుపరి తరం ఏఐకి శక్తినిచ్చే డేటాసెట్‌ను రూపొందించడంలో సహాయపడినట్లు అవుతుంది. శనివారం జరిగే ఏఐ తెలుగు కచేరీ కి ఫ్యామిలీ అంతా యాభై తెలుగు వాక్యాలను రికార్డ్ చేయడం ద్వారా కచేరీకి టికెట్ లభిస్తుంది. ఇవన్నీ మార్చి 2024 చివరి నాటికి జరిగే స్వేచా ఏఐ డేస్ కాన్ఫరెన్స్‌లో ప్రదర్శించనున్నారు.

# ఉత్సాహంగా గట్టు తిమ్మప్ప పాల ఉట్లు



**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి):** నారాయణపేట జిల్లా మక్తల్ మండలం మాద్వార్ గ్రామంలో గట్టుపై కొలువుతీరిన భక్తుల కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారమై విలసిల్లుతున్న భక్తులచే గట్టు తిమ్మప్పగా పిలువబడే శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి జాతర ఉత్సవాలలో నాలుగవ రోజు శనివారం పాలఉట్ల కార్యక్రమం ఘనంగా జరిగింది. వేలాదిమంది భక్తులు హాజరుకాగా కొండపై నుండి పల్లకిలో స్వామివారి ఉత్సవ ముహూర్తిని ఊరేగింపుగా గుట్ట కిందకు తీసుకువచ్చారు. అనంతరం గట్టు తిమ్మప్ప స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులు పాలఉట్ల స్తంభాన్ని ఎక్కి ఉట్లు కొట్టారు. అనంతరం తిరిగి పల్లకిలో స్వామివారిని గుట్టపైకి తీసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రాజేశ్వరరావు,ఆలయ పూజారి సురేందర్,అర్చకులు హన్మేశ్ చారి,సంతోష్ రెడ్డి,సాక్షి రిపోర్టర్ బాలరాజ్, వెంకటేష్ గౌడ్,ఆశప్ప,శంకర్, బ్రహ్మయ్య ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ సర్పంచ్ లక్ష్మమ్మ, ఎంపిటిసి,మహిళలు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సాయి స్వామి నివాసంలో ఘనంగా శివ స్వాముల పడిపూజ





**జహీరాబాద్, ఫిబ్రవరి 17( ప్రజా జ్యోతి న్యూస్)** పట్టణం మున్సిపల్ పరిధి లోని హమాలీ కాలనీ లో సాయి స్వామి అధ్వర్యంలో శివ స్వాముల మహా పడి పూజా కార్యక్రమం శివ స్వాములు ఘనంగా నిర్వహించారు. శివ స్వాములు భక్తిశ్రద్ధలతో మహాపడి పుజ్యా కార్యక్రమం నిర్వహించారు. ముందుగా గురు స్వామి ప్రేమ్ స్వామి పూజ్య కార్యక్రమం నిర్వహించి, అనంతరం శివ స్వాములు పనెండు మెట్ల కోపూజ్య కార్యక్రమం నిర్వహించి భక్తి శ్రద్దలతో భజన కార్యక్రమంలో నిర్వహించారు. ఈ పూజ్య కార్యక్రమా నికి శివ స్వాములు జహీరాబాద్ శివ స్వాములు, చుట్టు ప్రక్కల గ్రామ శివ స్వాములు పాల్గొని భక్తితో భజన కార్యక్రమాలు నిర్వహించారు. శివ స్వాముల పడి పూజ్య కార్యక్రమానికి విచ్చేసిన భక్తులు శివ స్వాముల భజనలో నిమగ్నమయ్యారు. హమాలీ కాలనీ సాయి స్వామి నివాసం శివనామ స్మరణతో మార–ుమోగింది. పూజా కార్యక్రమం అనంతరం శివ స్వాములకు, భక్తులకు తీర్థప్రసాదాలు ,అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం హరికృష్ణ, ఆకాష్, సునీల్, ప్రశాంత్, నందు, ప్రదీప్, నాగేష్, వంశీ, శ్రీనివాస్ పెయింటర్, అశోక్, శివ(సమోసా), మలేశ్ యాదవ్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ తెచ్చిన ఉద్యమనేత కేసీఆర్‌కు ఘనంగా జన్మదిన వేడుకలు



**రాయపోల్ ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి):** తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ నేత కెసిఆర్ జన్మదిన వేడుకలను దౌల్తాబాద్ మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగానే దౌల్తాబాద్ బాలికల ఉన్నత పాఠశాలలో తెలంగాణ ఉద్యమ నేత కేసీఆర్ గారి 70 వ పుట్టినరోజు సందర్భంగా జడ్పిహెచ్ఎస్ బాలికల ఉన్నత పాఠశాలలో పరీక్ష ప్యాడ్లు (అట్టలు)పంపిణీ చేశారు. ఈ సందర్భంగా. దౌల్తాబాద్ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నిరంతరం కృషి చేసిన సాధకుడు, అపర మేధావి,రాజకీయ కోవిదుడు, భగీరథుడు, కారణజన్మ స్వాప్నిక సాధకుడు, తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా నిలిచిందన్నారు,విద్యార్థినీలు పది పరీక్షల్లో వందకు వంద ఉత్తీర్ణత సాధించాలని ముందస్తుగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రంలో ఎంపీటీసీ ల ఫోరమ్ మండల అధ్యక్షులు బండారు దేవేందర్,ఎంపీటీసీలు బోటుక తిరుపతి,వీరమ్మ మల్లేశం,జోడు నవీన్ కుమార్, దౌల్తాబాద్ గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు నర్సిహారెడ్డి,మాజీ సర్పంచ్ యాదగిరి,మల్లేశంపల్లి గ్రామ అధ్యక్షుడు భాస్కర్, గంగాధరి రవి, భాస్కర్, జంగపల్లి సాయిలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాలు తదితరులు ఉన్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వయంపాలన దినోత్సవం



**రాయపోల్: ఫిబ్రవరి 17 ( ప్రజా జ్యోతి):** విద్యార్థులు క్రమశిక్షణ పట్టుదలతో చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని రాయపోల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రం రాయపోలు ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ప్రతిరోజు ఉపాధ్యాయులు నిర్వర్తించే బాధ్యతలను విద్యార్థులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులుగా బోధించడం వలన వారిలో క్రమశిక్షణ, సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు పెంపొందించబడతాయని చెప్పారు. ఉత్తమంగా బోధించిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బహుమతులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీఈఓ గా అజయ్, ఎంఈఓ గా రజిత, ప్రధానోపాధ్యాయురాలుగా కార్తీక్, ఉపాధ్యాయులుగా విధులు నిర్వర్తించారు. ఈ కార్యక్రమంలో జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి సీనియర్ ఉపాధ్యాయులు నాగరాజు నర్సింగరావు క్లాస్ టీచర్ శ్రీనివాస్ తులసీదాస్ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## హుస్నాబాద్‌లో ఎస్సి బాలుర కళాశాల వసతి గృహాన్ని మంజూరు చేయాలి

– ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జేరిపోతుల జనార్ధన్

– రాష్ట్ర షెడ్యూల్ కులాల సంక్షేమ శాఖ కమిషనరేట్‌లో వినతి



**హుస్నాబాద్, ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ లో ఎస్సి బాలుర కళాశాల వసతి గృహాన్ని మంజూరు చేయాలని ఏఐఎస్ఎఫ్ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి జేరిపోతుల జనార్ధన్, జిల్లా అధ్యక్షుడు సంగెం మధు తోకలిసి శనివారం హైదరాబాద్ లో తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ కులాల సంక్షేమ శాఖ కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు. హుస్నాబాద్ లో ఎస్సి బాలుర కళాశాల వసతి గృహం లేక ఎస్సి విద్యార్థులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. హుస్నాబాద్ లో 13 ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలు ఉన్నాయని ఆ కళాశాలల్లో సుమారుగా 350 మంది విద్యార్థులు చదువుకుంటున్నారని, వసతి గృహం లేక బీసీ, ఎస్టీ హాస్టల్లో ఎస్సిలకు సరిపడ సీట్లు లేక విద్యార్థులు రోజు దూర ప్రాంతాల నుండి కాలేజి రావడం పోవడం జరుగుతుందని, కళాశాల వసతి గృహానికి కావాల్సిన ప్రభుత్వ భవనం సిద్ధంగా ఉందని, విద్యార్థుల బాధలను దృష్టిలో ఉంచుకుని హుస్నాబాద్ లో హాస్టల్ విషయంలో తమ అధికారులచే విచారణ చేసి ఎస్సి బాలుర కళాశాల వసతి గృహాన్ని మంజూరు చేయాలని వినతిపత్రంలో కోరినట్లు తెలిపారు.

# సేవా పురస్కార్ అవార్డు ప్రధానం

**హుస్నాబాద్, ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ మండలం మహమ్మదాపూర్ గ్రామంలోని సంఘ శ్రీధర్ అత్యుత్తమ సేవ రత్న అవార్డు అందుకున్నారు. వెంకట్రావుపేట లోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో శనివారం జీడ్స్ సేవా పురస్కార్ అవార్డ్– 2024 నిర్వహించారు. సామాజిక సేవలు చేస్తున్నందుకు గాను అవార్డు దక్కింది. ఈ సందర్భంగా చల్మెడ లక్ష్మీ నరసింహారావు, జడ్పీ వైస్ చైర్మన్ హరి చరణ్ రావు,అంగడి ఆనంద్ లు మోబిన్ ను శాలువతో సత్కరించి జ్ఞాపిక అందజేశారు.



# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**తొగుట ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి ) :**మండల కేంద్రమైన తొగుట ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకోవడం జరిగింది. దీనిలో భాగంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా విద్యాధికారులుగాబాధ్యతలు నిర్వహించారు. డీఈవోగా బోదాసు కీర్తన, డిప్యూటీ ఈవో గా పిట్ల ప్రణయ్, ఎంఈఓ గా మిట్టపల్లి భరత్, ఎంఎన్ఓ గా బర్రెంకల మనోహర్ ప్రధాన ఉపాధ్యాయురాలిగా కె చందన మరియు ఉపాధ్యాయులుగా స్పందన ఆయేషా భావన చరణ్య కే కీర్తన మహేశ్వరి మైతిలి నిహారిక ప్రవళిక సంధ్య పరిషత్ శ్రీ అభిలాష్ బి అజయ్ సి హెచ్ అజయ్ బోడా సాజన్ జి భరత్ చందు కౌశిక్ లింగం నాగరాజు నితిన్ పవన్ ప్రణయ్ ప్రసాద్ ప్రశాంత్ రాజేష్ సంతు సంతోష్ కుమార్ సాత్విక్ శివకుమార్ శివానంద్ సైదులు శివకుమార్ కే శివకాంత్ మరియు ఫిజికల్ డైరెక్టర్లుగా లింగం షాదుల్లా జి భరత్ విధులు నిర్వహించారు..

## వర్ధన్ ఆశ్రమంలో ఘనంగా కెసిఆర్

# జన్మదిన వేడుకలు నిర్వహించిన యాకూబ్ పాషా



**జనగామ, ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి):-** కేసీఆర్ జన్మదినం సందర్భంగా జిల్లా కేంద్రంలోని వర్ధన్ అనాధ పిల్లల ఆశ్రమంలో హం సాత్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు జనగామ బిఆర్ఎస్ మైనార్టీ నాయకులు మహమ్మద్ యాకూబ్ పాషా అనాధ పిల్లలకి ఫ్రూట్స్ పంపిణీ చేశారు. అనంతరం మహమ్మద్ యాకూబ్ పాషా మాట్లాడుతూ తెలంగాణ జాతిపిత జన హృదయ నేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# కారణ జన్ముడు మాజీ సిఎం కేసీఆర్

– మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి



**తొగుట ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి ):**అనితర సాధ్యమైన తెలంగాణ రాష్ట్రాన్ని సాకారం చేయడంతో పాటు తెలంగాణను 9 ఏళ్లలో దేశంలో అభివృద్ధి, సంక్షేమంలో ముందు వరుసలో నిలిపిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు. కేసీఆర్ 70వ జన్మదినోత్సవం సందర్భంగా రాంపూర్ మదనానంద శారదా క్షేత్రంలో స్పటిక లింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పార్టీ శ్రేణులతో కలిసి ఆలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 60 ఏళ్ల తెలంగాణ పోరాటంలో ఎవరికీ సాధ్యం కాని తెలంగాణ సాధన కేసీఆర్ అలుపెరుగని పోరాటంతో సాధ్యమైందన్నారు. తెలంగాణ సాధించడంతో పాటు నీళ్లు, నిధులు, నియామకాలు అందించిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందన్నారు. అధికారం శాశ్వతం కాదని, చేసిన పనులు జీవితాంతం తెలంగాణ ప్రజల గుండెల్లో నిలిచిపోయాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు మీద కేసీఆర్ పై దుష్ప్రచారం చేస్తుందని, నేడు తాగునీళ్లు, సాగునీళ్లు, నాణ్యమైన కరెంటు, సంక్షేమ పథకాలు కేసీఆర్ చొరవతోనే సాధ్యమయ్యాయన్నారు. మండల ప్రజల పక్షాన కేసీఆర్కు జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ సాధించిన కేసీఆర్ తెలంగాణ జాతిపితగా చరిత్రలో నిలిచిపోయాడని వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, సొసైటీ చైర్మన్ హరికృష్ణారెడ్డిలు పేర్కొన్నారు. భవిష్యత్లో బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కేసీఆర్ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని వారు కోరుకున్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు సుతారి లలిత రమేష్, కొమ్ము శరత్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు చిలువేరి మల్లారెడ్డి, కుంభాల శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్‌దోమల కొమురయ్య, మండల యూత్, బీఆర్ఎస్వీ అధ్యక్షులు మాదాసు అరుణ్ కుమార్, నంట పరమేశ్వర్ రెడ్డి, నాయకులు పబ్బతి శ్రీనివాస్ రెడ్డి, మంగ నర్సింహులు, ఎం చంద్రారెడ్డి, లక్మారెడ్డి, జంగిడి బిక్షపతి, బోయిని శ్రీనివాస్, వెంకట్ గౌడ్, నరేందర్ గౌడ్, కొమ్ము రాజశేఖర్, డాఎం శ్రీనివాస్, లక్ష్మణ్, జనార్ధన్ రెడ్డి, మధుసుధన్ రెడ్డి,, భాస్కర్, నాగరాజు, సంతోష్ రెడ్డి, పరమేశ్వర్, బాలేష్, డీలర్ మల్లేశం, స్వామిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎంపీడీవోను మర్యాదపూర్వం కలిసిన పులిమామిడి నవీన్ గుప్తా

**శివంపేట ప్రజాజ్యోతి:**శివంపేట మండల కేంద్రానికి నూతన ఎంపీడీవో బాధ్యతలు స్వీకరించిన నాగేశ్వరరావు ను మర్యాదపూర్వకంగా కలిసిన శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా, వారి వెంట చెన్నాపూర్ మాజీ సర్పంచ్ మన్నే నర్సింలు,వంజరి నాగభూషణం,ఎన్,జ్ఞానేశ్వర్ గౌడ్, మరకంటి కృష్ణ,తదితరులు ఉన్నారు,



## మోమిన్‌పెట్‌లో ఘనంగా కెసిఆర్ పుట్టినరోజు వేడుకలు



**మోమిన్ పేట్ ఫిబ్రవరి17 (ప్రజా జ్యోతి)** ఈ స్వరాష్ట్రాన్ని సాధించిన కారణజన్ముడు, సాధించిన రాష్ట్రాన్ని 10 ఏండ్లలోనే దేశానికి ఆదర్శంగా నిలిపిన దార్శనికుడు, బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి గౌరవ శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారి 70వ జన్మదినాన్ని పురస్కరించుకొని ఈరోజు మోమిన్ పేట్ మండలం లోని %దీ=ా% పార్టీ కార్యాలయ ఆవరణలో మండల %దీ=ా% పార్టీ అధ్యక్షులు దబ్బానీ వెంకన్న గారి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి టపాసులు పేల్చి ఒకరికి ఒకరు కేక్ తినిపించుకొని ఘనంగా నిర్వహించి సంబురాలు చేసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు %ూా% శ్రీనివాస్ రెడ్డి,%ూ% శ్రీనివాస్ రెడ్డి అంజయ్య, సీనియర్ నాయకులు ప్రభాకర్, తిరుపతి రెడ్డి, మహబూబ్ ఆలీ, శివ చంద్రకాంత్,కృష్ణ, సందీప్ అనూప్ రెడ్డి, శోభన్ ముఖ్య నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు..

# గవద బిళ్లలు - అశ్రద్ధ చేయవద్దు!



డాక్టర్ రాపోలు సత్యనారాయణ ఫోన్: 9440163211 గత మూడు వారాలుగా తెలంగాణలోని చాలా చోట్ల గవద బిళ్లలు వ్యాధి కనిపిస్తున్నది. గవద బిళ్లలు వ్యాధిని సాధారణంగ చెంప గడ్డలు అంటరు. ఇంగ్లిష్ లో మంప్స్, వైద్య పరిభాషలో అక్యూట్ వైరల్ పారోటైటిస్, ఎపిడెమిక్ పారోటైటిస్ లేదా పారోటైటిస్ అంటరు. ఈ వ్యాధి ఆడ, మగ, పిల్లలు, పెద్దలు ఎవరిలోనైనా రావచ్చు. గవద బిళ్లల వ్యాధికి మంప్స్ వైరస్ (%వీబం%) కారణం. ఉమ్మి, శ్లేష్మం, తుంపరల ద్వారా వ్యాధి వ్యాప్తి జరుగుతది. ఒక రోగి నుండి పన్నెండు మంది కొత్త వ్యక్తులకు వ్యాధి సోకవచ్చు. పారోటైటిస్ కు లాలాజల గ్రంథుల శోఫ అని అర్థం. లాలాజల గ్రంథులు మూడు జతలు. ఒక జత చెవుల ముందు వైపు, మరొక జత దవడల కింద, ఇంకొక జత నాలుక దిగువన ఉంటయి. ఈ మంప్స్ ఒక ప్రక్క లేదా రెండు ప్రక్కల రావచ్చు. చెవుల ముందు నుండి దవడ కింది దాక వాపు నొప్పి, దవడ కీలు నొప్పి ఉంటయి. జ్వరం, నిస్త్రాణ, అరుచి ఇతర లక్షణాలు. కొందరిలో క్లోమం, కీళ్లు, వృషణాలు, అండాశయాలు, మెదడు, చెవి వంటి ఇతర అవయవాల మీద కూడ ప్రభావం పడుతది. కౌమార దశలో చెంప గడ్డల వలన భవిష్యత్తులో వంధ్యత్వం వచ్చే ప్రమాదం ఉన్నది. బాధితుల లక్షణాలను బట్టి ప్రత్యేక పరీక్షలు లేకుండనే వ్యాధి నిర్ధారణ చేయవచ్చు. చికిత్స కూడా లక్షణాలను బట్టి ఉంటది. సాధారణంగ నొప్పి నివారణ ఔషధాలు, ఇతర అవయవాలు ప్రభావితమై నప్పుడు ప్రత్యేక ఔషధాలు ఈయవలసి ఉంటది. ఇది వైరస్ వల్ల వచ్చే వ్యాధి కనుక అంటీబయోటిక్స్ తో ప్రయోజనం ఉండదు. నొప్పి ఉన్న చోట వేడి కాపడం వల్ల ఉపశమనం లభిస్తది. మెత్తటి వేడి వేడి ఆహారం మంచిది. జావ వంటి ద్రవాహారం, నీరు ఎక్కువ తీసుకోవాలె. శీతల పానీయాలు, పుల్లని పండ్లు, పండ్ల రసాలు తీసుకోవద్దు. వ్యాధి మామూలుగ ఒక వారంలో తగ్గిపోతది. కొందరిలో మాత్రం కొన్ని శాశ్వత దుష్పరిణామాలు మిగిలి పోవచ్చు. ప్రాణహాని అరుదు. వ్యాధిగ్రస్తులు తమ నుంచి ఇతరులకు వ్యాధి సోకకుండా సామాజిక బాధ్యత తీసుకోవాలె. క్లోర్ హెక్సిడిన్ ద్రవంతో నోటిని రోజుకు కనీసం రెండు సార్లు బాగా పుక్కిలించాలె. ప్రయాణాలు చేయవద్దు. వారం పాటు మిగతా వారితో కలువకుండ ఐసొలేశన్ పాటించాలె. మాస్క్ ధరించాలె. ప్రభుత్వం చేపట్టవలసిన చర్యలు: వైద్య కళాశాలల నుంచి బృందాలను ఆయా ప్రాంతాలకు పంపి నమూనా పరీక్షలు చేయించి వ్యాధికారక సూక్ష్మజీవిని గుర్తించాలె. ఆరోగ్య శాఖ ద్వారా జనాలకు వ్యాధి గురించి అవగాహన కలిగించి, బాధితులకు చికిత్స అందించాలె. ప్రజలకు ఆరోగ్య మార్గదర్శకాలు జారీ చేయాలె. పాఠశాలలు, కార్యాలయాలు, ఇతర పని ప్రదేశాలు, సభలు, జాతరలు, ప్రయాణాలు, మనుషులు ఉండే అంతట పాటించవలసిన జాగ్రత్తలు అమలు చేయాలె. ఇంటిగ్రేటెడ్ డిసీస్ సర్వెయిలన్స్ ప్రోగ్రామ్ లో మంప్స్ ను చేర్చి కేస్ ల సంఖ్యను ఎప్పటికప్పుడు సేకరించాలె. ఇది వాక్సిన్ ద్వార నివారించ కలిగిన వ్యాధి. కనుక సామూహిక వాక్సినేషన్ చేపట్టాలె. నేషనల్ ఇమ్యునైసేషన్ షెడ్యూల్ లో ఎం ఎం ఆర్ వాక్సిన్ ను చేర్చాలె. ఈ వ్యాధి ఇప్పటికే ఎపిడెమిక్ స్థాయికి చేరువలో ఉన్నది. తక్షణమే కట్టడి చర్యలు చేపట్టక పోతే చాలా ఆర్థిక, సామాజిక, వ్యక్తిగత నష్టం వాటిల్లగలదు.

# జిల్లా ప్రజల ఆశీస్సులు ఉన్నంతకాలం ఏమి చేయలేరు

- చైర్ పర్సన్ పదవిలో సునీత రెడ్డి పూర్తి కాలం ఉంటారు

-మాజీ ఎమ్మెల్యేల ఒత్తిడితోనే జడ్పిటీసీలు సంతకాలు

- మీడియా సమావేశంలో కాంగ్రెస్ నేతల ధ్వజం



**తాండూర్ ఫిబ్రవరి 17 ప్రజా జ్యోతి :-** ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రజల ఆదరణతో పాటు కొత్తగా ఏర్పాటైన వికారాబాద్ జిల్లా ప్రజలు సునీత రెడ్డికి వినండి ఉంటారని కాంగ్రెస్ సీనియర్ నాయకులు రవి గౌడ్, బషీరాబాద్ జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి లు ధీమా వ్యక్తం చేశారు. జిల్లా ప్రజల మన్నన్నాలు పొంది జడ్పి చైర్ పర్సన్ గా కొనసాగుతున్న పట్నం సునీతారెడ్డి పై అవిశ్వాసం పెట్టె నైతిక హక్కు బీఆర్ఎస్ పార్టీకి లేదని కాంగ్రెస్ నేతలు ధ్వజమెత్తారు. జడ్పి చైర్ పర్సన్ పై కొందరు బీఆర్ఎస్ జడ్పిటీసీలు శనివారం అవిశ్వాస తీర్మానం పెట్టడాన్ని వ్యతిరేకించారు. గత ప్రభుత్వంలో పట్నం మహేందర్ రెడ్డి కుటుంబం అధికారం పార్టీలో ఉన్నప్పటికీ మాజీ ఎమ్మెల్యేతో అనేక అవమానాలకు గురయ్యారని, అయినా ప్రజల కోసం భరించారని చెప్పారు. మర్పల్లిలో సునీతారెడ్డి వాహనంపై సొంతపార్టీ ఎమ్మెల్యే దాడి చేసిన బీఆర్ఎస్ అధిష్టానం పట్టించుకోలేదని గుర్తు చేశారు . ప్రజల ఆకాంక్ష మేరకు సునీతారెడ్డి కాంగ్రెసులో చేరారని స్పష్టం చేశారు. మహేంధర్ రెడ్డి కుటుంబం ప్రజాబలంతో ఉందన్నారు. వాళ్ళ మద్దతు ఉంటే గెలుస్తారని, లేకుంటే ఒడిపోతారని మొన్న జరిగిన ఎన్నికల్లో తేలిపోయిందని వెల్లడించారు. తమను ఓడించారనే అక్కసుతోనే మాజీ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు జడ్పిటీసీలపై ఒత్తిడి తీసుకువచ్చి అవిశ్వసం పెట్టించారని ఆరోపించారు. తాండూరు మాజీ ఎమ్మెల్యే కాంగ్రెసులో గెలిచి రాజీనామా చేయకుండా బీఆర్ఎస్ లో చేరారని, వాళ్ళ తల్లి వికారాబాద్ జడ్పిటీసీ కాంగ్రెస్ లో గెలిచి ఈ రోజు బీఆర్ఎస్ లో ఎలా కొనసాగుతున్నారని కాంగ్రెస్ నాయకులు నిలదీశారు. ఈ కార్యక్రంలో మాజీ సర్పంచ్ వడ్డే హనుమంతు, గిరిజన నాయకులు బన్సీలాల్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వడ్డే శ్రీనివాస్, అజయ్ ప్రసాద్, తదితరులు ఉన్నారు.

# కులగనన ఏకగ్రీవ తీర్మానం చారిత్రాత్మకం

– కొడంగల్ నియోజకవర్గ జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మన్నె బసవరాజు యాదవ్



**కొడంగల్ ఫిబ్రవరి 17 ప్రజా జ్యోతి** కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలో విలేకరుల సమావేశంలో కొడంగల్ నియోజకవర్గ జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మన్నే బసవరాజ్ యాదవ్ మాట్లాడుతూ గత ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు శాసనసభలో శుక్రవారం కులగనన తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఏకగ్రీవ తీర్మానాన్ని ఆమోదించడాన్ని స్వాగతిస్తున్నామని ఎన్నో సంవత్సరాలుగా బడుగు బలహీన వర్గాలకు సరియైన న్యాయం జరగకపోవడం దీనిపై గత 75 సంవత్సరాలుగా బీసీ సంఘాలు ప్రజా సంఘాలు కులగనన చేయాలని పోరాటం చేస్తూనే ఉన్నాయని కానీ ఎవరు దీని పట్టించుకోకపోవడం పట్ల బలహీన వర్గాల ప్రజలకు ప్రభుత్వాలపరంగా న్యాయం జరగలేదని కానీ నేడు తెలంగాణ రాష్ట్రంలో కులగననకు ఏకగ్రీవ తీర్మానం చేయడం బీసీలకు ఒక అడుగు వేసినట్లు అయిందని అయితే కులగలను చేస్తే సరిపోదని దానికి చట్టబద్ధత కల్పించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వ తీసుకోవాలని కోరారు . బీసీలలో సామాజిక ఆర్థిక విద్య ఉద్యోగ రంగాల్లో వెనుకబడి ఉన్నందున కులగనన వలన కొంతైనా న్యాయం జరిగే అవకాశం ఉంద నీ అంతేకాకుండా . కులగననకు చెట్ట రూపం తీసుకువచ్చే ముందు అన్ని రాజకీయ పార్టీ నాయకులతో బీసీ సంఘ నాయకులతో ప్రజా సంఘాలతో మేధావులతో కూడిన అఖిలపక్షాన్ని ఏర్పాటు చేసి కులగననపై చర్చించాల్సిన అవసరం రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు, కులగనన తీర్మానం శాసనసభలో ప్రవేశపెట్టి ఆమోదించడం పట్ల తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి కి బీసీ ఐక్య సంఘాల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేస్తున్నామన్నారు. కార్యక్రమంలో %దీ%. కేశవులు. బీసీ సంఘం రాష్ట్ర నాయకులు. క్టర్ వెంకటేశ్వర్లు బీసీ సంఘం రాష్ట్ర నాయకులు. న్యాయవాది టేకులకోడు వెంకటయ్య ముదిరాజ్, భీమరాజు, మున్నూరు ఓం ప్రకాష్ , భూమిక, సునీత, ఫయాజ్, అనిల్, కృష్ణ, అశోక్ రాజేష్, తాజుద్దీన్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## వివిధ అభివృద్ధి కార్యక్రమాలు
# చేపట్టేందుకు పలువురు ఐఏఎస్ ఆఫీసర్ల పర్యవేక్షణ!

– పాల్గొన్న ఎంఏయుడి ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్





**కొడంగల్ ఫిబ్రవరి 17 ప్రజా జ్యోతి న్యూస్** తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాదు కు 100 కిలోమీటర్ల దూరంలోనే ఉన్న అత్యంత వెనుకబడిన ప్రాంతంగా గుర్తింపు పొందింది. అలాంటి కోడంగల్ నియోజకవర్గాని కె కాకుండా మొత్తం తెలంగాణ రాష్ట్రానికి ఎనుముల రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం కొడంగల్ నియోజకవర్గ ప్రజల అదృష్టంగా భావించవచ్చు,, నియోజకవర్గ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు వెనకబడిన కొడంగల్ నియోజకవర్గం అభివృద్ధి చెందేందుకు కావలసిన మౌలిక వసతులు అన్నింటిని నెరవేర్చడానికి కావలసిన ప్రతిపాదనలు రూపొందించడానికి శనివారం కొడంగల్ కు ఎం ఏ యు డి ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్ తో పాటు పలువురు ఐఏఎస్ ఆఫీసర్లు హాజరై పలు కార్యక్రమాలను పరిశీలించారు. అనంతరం వికారాబాద్, నారాయణపేట జిల్లాల కలెక్టర్లు సి.నారాయణరెడ్డి, కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్లు రాహుల్ శర్మ, మహంక్ మిట్టల్, కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి లతో కలిసి శనివారం కాడ కార్యాలయంలో పవర్ ప్రజెంటేషన్ ద్వారా వివిధ కార్యక్రమాల వివరాలను తెలుసుకున్నారు. ముందుగా స్వయం సహాయక సంఘాల సభ్యులతో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు అర్బన్ డెవలప్మెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ దాన కిషోర్ సంఘాల పనితీరు, కుటుంబాల నేపథ్యం, స్థితిగతులు, పిల్లల చదువులు తదితర అంశాలపై ముఖాముఖిలో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక అభివృద్ధికి, జీవనోపాధికి ఉపయోగపడేలా నైపుణ్య అభివృద్ధి యూనివర్సిటీలను స్థాపించేందుకు ప్రభుత్వం యోచిస్తుందన్నారు. మహిళా సంఘాల ద్వారా మహిళల్లో మనోధైర్యాన్ని కల్పించబడుతుందని అన్నారు. మహిళలు ఇంకా వృద్ధిలోకి రావడానికి చేపట్టాల్సిన పనులపై సభ్యులను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఉన్నత చదువులు చదివి మహిళా సంఘాల్లో సభ్యులుగా చేరి కుటుంబ ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచుకోవడం అభినందనీయమని ఆయన అన్నారు. మహిళా సంఘాల సభ్యుల కు సూచిస్తూ పిల్లల్ని బాగా చదివించి వారిని వృద్ధిలోకి తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం శ్రీ మహాలక్ష్మి వెంకటేశ్వర దేవాలయ ప్రాంగణం పుష్కరిణి , గోశాల, వెంకటేశ్వర స్వామి జాతర స్థలం తో పాటు తదితర స్థలాలను అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ విజయకుమార్, మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్, టౌన్ మిషన్ కోఆర్డినేటర్ వెంకటేష్, మునిసిపల్, రెవెన్యూ తదితర ప్రభుత్వ కార్యాలయాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సమరయోధులను గౌరవించాలి

మహారాష్ట్ర మాజీ గవర్నర్ సిహెచ్ విద్యాసాగర్ రావు




**వికారాబాద్ ప్రతినిధి ఫిబ్రవరి 17(ప్రజా జ్యోతి):** స్వాతంత్ర్య సమరయోధులను ప్రతి ఒక్కరు గౌరవించాలని మహారాష్ట్ర మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్ రావు అన్నారు. శనివారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని సత్య భారతి ఫంక్షన్ హాల్ లో డాక్టర్ హారతి ద్వారకానాథ్ రచించిన హైదరాబాద్ సంస్థాన విమోచనానికి ప్రాంతీయ బోధనకు పునాదులు వేసిన తెలంగాణ దార్శనికులు అనే గ్రంథాన్ని ఆవిష్కరించేందుకు ముఖ్యఅతిథిగా మహారాష్ట్ర మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణకు స్వాతంత్రం 1948 సెప్టెంబర్ 17న వచ్చిందని ఆయన తెలిపారు. అదే మనకు నిజమైన స్వాతంత్రమని స్పష్టం చేశారు. భారతీయ భాషలు, సంస్కృతి, ఆధ్యాత్మికతను గౌరవించాలన్నారు. భాస్కరాచార్యుని వంటి గొప్ప కాల గణన చేసే వారు మన దేశంలో జన్మించారని పేర్కొన్నారు. తెలంగాణ కోసం నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడిన వందేమాతరం రామచంద్రరావు, జర్నలిస్ట్ షోయబుల్లాఖాన్ ల విగ్రహాలు ప్రతిష్టించలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఎందరో హైదరాబాద్ విమోచనకు సంబంధించిన పుస్తకాలు రాసినను ఈ గ్రంథం అందుకు భిన్నమైనదని అన్నారు. గ్రంథ కర్త డాక్టర్ హారతి ద్వారకనాథ్ మాట్లాడుతూ, నిజాం పాలకులు ప్రాంతీయ భాషను ప్రోత్సహించలేదన్నారు. విద్యారంగంలో ఉర్దూకు పెద్దపీట వేశారని ఎద్దేవా చేశారు. ఆంధ్ర సారస్వత పరిషత్ ఏర్పడిన తర్వాత తెలుగు భాష ప్రాధాన్యత సంతరించుకున్నదని తెలిపారు. తెలంగాణ దార్శనికుల జీవిత చరిత్ర గురించి ఈ తరం విద్యార్థులు, యువకులు, మేధావులు అధ్యయనం చేయడం అత్యంత ఆవశ్యకమని గుర్తు చేశారు. తాను రాసిన గ్రంథాన్ని అందరూ చదవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ గౌడ్, ముద్ద దీప, బసవరాజ్, లక్ష్మీ నారాయణ, గోపాల్ రెడ్డి, బందెప్ప గౌడ్, సత్యసాయి సేవా సంస్థల అధ్యక్ష, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా చూసుకోవాలి

– మండల పంచాయతీ అధికారి షఫీ ఉల్ల ఖాన్



**ధారూర్ ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి)** ప్రతి ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్డి ఉండాలని పరిసరాలను పరిశుభ్రంగా చూసుకొనే బాధ్యత ప్రతి ఒక్కరిదని మండల పంచాయతీ అధికారి షఫీ ఉల్లా ఖాన్ సూచించారు. మండల పరిధిలోనినాగసముందర్, అల్లాపూర్ గ్రామాలలో శనివారం నాడు రీ విజిట్ రీచేక్ లో భాగంగా కట్టుకున్న మరుగుదొడ్లను పరిశీలించారు. నిర్మించుకున్న మరుగుదొడ్లకు బిల్లులు వచ్చాయా లేదా అని లబ్ధిదారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే బిల్లులు రానివారు ఉంటే వివరాలు అందించాలని పూర్తయిన మరుగుదొడ్లను వాడుతున్నారా లేదా అనే విషయాలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాలలో ప్రతిరోజు చెత్త సేకరణ కోసం వచ్చిన ట్రాక్టర్ లోనే చెత్త వేయాలని పరిసరాలు బాగున్నప్పుడే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. మరుగుదొడ్లు నిర్మించుకుంటే 12 వేల రూపాయలు చెల్లిస్తారని అన్నారు.

# అనితర సాధ్యుడు సంక్షేమ సారథి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్

– మాజీ కొప్పుల ఎమ్మెల్యే మహేష్ రెడ్డి

– ఘనంగా బిఆర్ఎస్ అధినేత, కేసిఆర్ జన్మదిన వేడుకలు



**పరిగి, ఫిబ్రవరి 17: (ప్రజా జ్యోతి)** అనితర సాధ్యుడు అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన గొప్ప నాయకుడు మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ అని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అన్నారు. పరిగి పట్టణంలో శనివారం తెలంగాణా తొలి ముఖ్యమంత్రి కేసిఆర్ జన్మదిన వేడుకలు మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి మాట్లాడుతూ సంక్షేమ సారథి, పేదల పెన్నిధి తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ అని కొనియాడారు. ప్రజల దీవెనలే కెసిఆర్ కు శ్రీరామరక్ష అని ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ ఆయురారోగ్యాలతో పది కాలాల పాటు చల్లగా ఉండాలని కోరారు. కేసిఆర్ 71వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి నివాసంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పరిగి మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఎయంసి చైర్మన్ సురేందర్, కౌన్సిలర్ మీర్ తాహిర్ అలి, ఎగిరే క్రిష్ణ, జాక్ రవికుమార్, టి. వెంకటేష్, నాగేశ్వర్, సంతోష్ అబ్దుల్ బషీర్, ఆసిఫ్, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్ రాష్ట్ర దొంగ అరెస్ట్

– 30.3 తులాల బంగారం 2.40 కిలోల వెండి

– 3 బైకులు చోరీ – తాళం వేసి ఉన్న ఇండ్లే లక్ష్యం

– మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పి కోటిరెడ్డి





**వికారాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 17(ప్రజా జ్యోతి):** తాళం వేసిన ఇండ్లనే లక్ష్యంగా చేసుకొని దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తిని అరెస్టు చేసిన సంఘటన వికారాబాద్ సిసిఎస్ పోలీస్ స్టేషన్ పరిధిలో లో జరిగింది. శనివారం జిల్లా ఎస్పి కోటిరెడ్డి వివరాలు వెల్లడించారు. నమ్మదగిన సమాచారం మేరకు నవాబుపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని పులుమామిడి గేటు దగ్గర సిసిఎస్ పోలీసులు సాధారణ తనిఖీలు చేపట్టారని తెలిపారు. శనివారం సిసిఎస్ పాత పోలీస్ స్టేషన్ కేంద్రంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. నేరస్తుడిపై ఇప్పటివరకు నల్గొండ జిల్లాలో 25 కేసులు, ఖమ్మం జిల్లాలో నాలుగు కేసులు, వరంగల్ జిల్లాలో నాలుగు కేసులు, సిద్దిపేట జిల్లాలో రెండు కేసులు, సంగారెడ్డి జిల్లాలో ఒక కేసు చొప్పున మొత్తం 36 దొంగతనాల కేసులలో జైలుకు వెళ్ళి వచ్చాడన్నారు. ప్రస్తుతం నేరస్తుని మీద నవాబ్పేట పోలీస్ స్టేషన్లో ఒక కేసు, వికారాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఒక కేసు, కోదాడ పోలీస్ స్టేషన్ లో నాలుగు కేసుల్లో అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. వివిధ జిల్లాలలో ఉన్న కేసులతో పాటు మొత్తం నేరస్తునిపై 42 కేసులు నమోదయ్యాన్నారు. ఈ కేసును త్వరితగతిన ఛేదించిన మోమిన్ పేట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆంజనేయులు, సిసిఎస్ ఇన్స్పెక్టర్ బలవంతయ్య, సిసిఎస్ సిబ్బంది, నవాబ్పేట ఎస్సై భరత్ భూషణ్ సిబ్బందిని అభినందించి, రివార్డ్ ప్రకటించామని జిల్లా ఎస్పి కోటిరెడ్డి తెలిపారు.

# మహా ఆది గల కుల గురువు శ్రీ భీమ్ రావు మహారాజ్

– 24,000 కిలో మీటర్ల మహా కాళి నడక శ్రీ బీమ్ రావ్ మహారాజ్



**చౌడాపూర్ మండల్ ( ప్రజా జ్యోతి ) ఫిబ్రవరి 17 :** వికారాబాద్ జిల్లా చౌడపూర్ మండల కేంద్ర పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో మహా ఆది గల కుల గురువు మాదిగ జాగృతి సంఘం ఆధ్వర్యంలో శ్రీ గురువు భీమ్ రావ్ మహారాజ్ 24000 కిలో మీటర్స్ మహాకాలి నడక జనవరి 1 -2024 నాడు రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలంలో ప్రారంభించి నాగర్ కర్నూల్ జిల్లా,వనపర్తి జిల్లా,గద్వాల్ జిల్లా, నారాయణపేట జిల్లా మహబూబ్ నగర్ జిల్లా ముగించుకొని శనివారం తేది:-17/02/2024 వికారాబాద్ జిల్లా,చౌడాపూర్ మండలం,కొత్తపల్లి గ్రామం చేరుకోవడం జరిగింది. ఈ సందర్భంగాఈ వారు మాట్లాడుతూ. జాంబపురాణంలో సామాజికాంశాల గురించి వివేచన చేసేముందు యీ దేశంలో దళితుల్లో దళితులైన డక్కలి కళాకారుల యీ జీవన విధానాన్ని పరిస్థితిని మనసులో వుంచుకొని తొలి అడుగు వేయాలి అప్పుడు మాత్రమే దాని పాఠ్యం లోతుల్లోకి వెళ్ళాలి. కుల పురాణాలన్నీ సాధారణంగా ప్రధాన స్రవంతిగా భావించే పురాణాలకి సమాంతర భావజాలాన్ని ప్రచారం చేయడానికే వుద్దేశించినవని నిర్ధారణ చేయాలంటే పాఠ్యాన్ని యెంతగా తరచి చూస్తామో ఆ యా పురాణాలు చెలామణిలో వున్న స్థల కాలాదుల్ని సైతం అంతగానే పట్టించుకోవాలి. ఒక విధంగా కుల పురాణాధ్యయనం అంటే సమాజ అధ్యయనమే. ఏ కులపురాణాన్నైనా అధ్యయనం చేయాలంటే మొత్తం సమాజంలో ఆ కులానికీ దాన్ని చెప్పేవాళ్లకీ వున్న సామాజిక స్థితి గతుల్ని,సాంస్కృతిక స్థాయినీ,ఆశ్రిత దాతృ కులాల మధ్య వున్న సంబంధాన్నీ పరిగణనలోకి తీసుకోవాల్సి వుంటుంది. సమాజం మతం చరిత్ర సంస్కృతి భాష,వీటిని విడి విడిగా గాక స్థిరమైన అంశాలుగా గాక పరస్పర సంబంధాలతో పరిశీలించాల్సి వుంటుంది. మిగతా కులపురాణాల మాటెలా వున్నా జాంబ పురాణంలో సామాజికాంశాల గురించి పరిశీలించడంలో యెన్నో సంక్లిష్టతలున్నాయి. జాంబ పురాణం కేవలం మాదిగ కుల పురాణం



మాత్రమే కాదు మాల,గొల్ల, చాకలి, కుమ్మరి, గౌడ, వ ఖత్తరాసి, విశ్వకర్మ, పిచ్చుకకుంట్ల, ఎరుకల మొదలైన కులాల చరిత్రని అది పుట్టు పూర్వోత్తరాలతో సహా వర్ణిస్తుంది. అందువల్ల జాంబపురాణం శ్రామిక కులాల సామాజిక సాంస్కృతిక చరిత్ర కూడా. ఆ యా కులాల మధ్య అనివార్యంగా చోటుచేసుకొనే ఉత్పత్తి సంబంధాలకు గతిశీలమైన వాక్యాలపై చర్చించడం జరిగింది. కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా కన్వీనర్ రవీందర్ మహారాజ్,పరిగి నియోజకవర్గ నాయకులు నరేష్ మహారాజ్,చౌడపూర్ మండల నాయకులు చెన్నయ్య మహారాజ్,పూడూరు మండల నాయకుడు వెంకటేష్ మహారాజ్,పరిగి మండల నాయకులు వెంకటేష్ మౌర్య మహారాజ్, కొత్తపల్లి అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు జోగు సీనయ్య మహారాజ్,గ్రామ పెద్దలు చంద్రయ్య మహారాజ్, కృష్ణ మహారాజ్, సతీష్ మహారాజ్, యాదయ్య మహారాజ్, కురుమయ్య మహారాజ్, శీను మారాజు, మరియు గ్రామస్తులు మహారాణులు మహారాజులు పాల్గొనడంజరిగింది.

# తెలంగాణ రాష్ట్ర స్ఫూర్తి ప్రదాత కెసిఆర్

## – జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్





**వికారాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 17(ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ప్రదాత, రైతు బాంధవుడు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. శనివారం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పుట్టినరోజుని పురస్కరించుకొని వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ మెతుకు ఆనంద్ నివాసంలో నియోజకవర్గ బిఅర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు, కేసీఆర్ ఎల్లప్పుడూ ఆరోగ్యంతో, సంతోషంగా వుండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు, నాయకులు కేసిఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సబితా ఆనంద్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వికారాబాద్ మండలం ఐనాపూర్ గ్రామంలో వైద్య శిబిరాన్ని నిర్వహించి గ్రామస్తులకు ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. వైద్య శిబిరం అనంతరం వికారాబాద్ మండలం ధ్యాచారం గ్రామ సమీపంలో గల సాయి బాబా మందిరం లో కెసిఆర్ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహిచారు. ఈ కార్యక్రమంలో బిఅర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# మేడారం జాతరకు 35 బస్సులు

## – వికారాబాద్ డిపో మేనేజర్ భక్షి నాయక్

**వికారాబాద్ ప్రతినిధి,ఫిబ్రవరి 17(ప్రజా జ్యోతి):** మేడారం సమ్మక్క, సారక్క జాతరకు వికారాబాద్ ఆర్టిసి డిపో నుంచి 35 బస్సులు నడపనున్నట్లు డిపో మేనేజర్ భక్షి నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా శనివారం డిపో మేనేజర్ ఆయన కార్యాలయంలో మాట్లాడుతూ ఈనెల 18 నుంచి 25వ తేదీ వరకు బస్సులు మేడారానికి బస్సులు వెళ్తాయని పేర్కొన్నారు. మిగిలిన బస్సులతో ప్రయాణికులను వారి గమ్య స్థానాలకు చేరవేయనున్నట్లు తెలిపారు. ఈనెల 26 నుంచి పూర్తిస్థాయిలో బస్సులు అందుబాటులో ఉ ంటాయన్నారు.

## కులకచర్ల పోలీస్ స్టేషన్ కు కొత్తగా వచ్చి, బాధ్యతలు చేపట్టిన ఎస్సై అన్వేష్ రెడ్డిని కలిసిన పరిగి సోషల్ మీడియా కన్వీనర్ బీమ్ భాస్కర్




**కులకచర్ల మండల్ ఫిబ్రవరి 17(ప్రజా జ్యోతి )** కులకచర్ల పోలీస్ స్టేషన్కు కొత్తగా వచ్చి బాధ్యతలు చేపట్టిన ఎస్సై అన్వేష్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వారిని పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన పరిగి సోషల్ మీడియా కన్వీనర్ భీమ్ భాస్కర్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలు ఫిర్యాదులపై స్టేషన్కు వచ్చే కేసులను తన బాధ్యతగా భావించి, నిష్పక్షపాతంగా వ్యవహరించి కేసులను పరిష్కరించాలని ఎస్సై అవినాష్ రెడ్డిని భాస్కర్ కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కులకచర్ల మండల్ సోషల్ మీడియా కన్వీనర్ కొమ్ము శ్రీనివాస్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు నాగని ఆంజనేయులు, యువ నాయకులు పి.బాలకృష్ణ, సిహెచ్. రమేష్, డి. రమేష్,కే.బాను, డి.గణేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



**పరిగి, ఫిబ్రవరి 17: (ప్రజా జ్యోతి)** పరిగి పట్టణంలో శనివారం నిర్వహించిన సంత్ సేవాలాల్ మహారాజ్ 285 వ జయంతి ఉత్సవాలలో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి జెడ్పీ ఛైర్పర్సన్ సునీత మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. సంత్ సేవాలాల్ జయంతి సందర్భంగా గిరిజనులకు శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సేవాలాల్ సంఘాల సభ్యులు అభిమానులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులను అభినందించిన విద్యార్థుల తల్లిదండ్రులు



**ధారూర్ ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి)** మా పిల్లల్ని మీ పిల్లలుగా చూసుకుంటున్నారని ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులనుఅభినందించిన విద్యార్థుల తల్లిదండ్రులు.శనివారం నాడు మండల పరిధిలోని నాగసముందర్ ప్రైమరీ పాఠశాలలో పేరెంట్స్ టీచర్ల సమావేశం ప్రధానోపాధ్యాయులు పి,మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సమావేశంలో పాల్గొన్న విద్యార్థుల తల్లిదండ్రులు సమావేశం అనంతరం విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని తనిఖీ చేశారు.పాఠశాలలో విద్యార్థుల శక్తి సామర్థ్యాలను కూడా పరిశీలించారు.చిన్న వయ-సులోనే విద్యార్థులు తెలుగు ఇంగ్లీష్ పదాలను చెప్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జగదాంబ, అనిత,ఇందిర,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్ పార్టీ



**దౌల్తాబాద్ /రాయపోల్ ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి):** బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటుందని మాజీ హోంమంత్రి మహమూద్ అలీ అన్నారు. మండల పరిధిలోని శేరిపల్లి బందారం మధిర గ్రామమైన నర్సంపేటలో బీఆర్ఎస్ కార్యకర్త పెరుమాండ్ల రాములు ఇటీవల కరెంట్ షాక్ తో మృతి చెందగా బీఆర్ఎస్ పార్టీ ప్రమాద బీమా మంజూరయింది. శనివారం తెలంగాణ భవన్ లో కుటుంబ సభ్యులకు ప్రమాద బీమా చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తల కుటుంబాలను ఆదుకోవడానికి ప్రమాద బీమా సౌకర్యాన్ని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు కనకయ్య, తదితరులు పాల్గొన్నారు...

# ఎంపీడీవోను సన్మానించిన ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు



**చిన్నకోడూర్, ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి):** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు.మండల ప్రజా పరిషత్ నూతనంగా ఎంపీడీవో జనార్ధన్. బాధ్యతలు చేపట్టగా. మండల కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జేరిపోతుల లక్ష్మణ్ మాదిగ ,నాయకులు కర్రె . పెద్దయోహాన్ మాదిగ తెలిపారు.

# ఘనంగా మాజీ సిఎం కెసిఆర్ జన్మదిన వేడుకలు

## – ముఖ్యఅతిథిగా పాల్గొన్న రోజా రాధాకృష్ణశర్మ




**చిన్నకోడూర్ ,ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 70వ. జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పి చైర్ పర్సన్ రోజా శర్మ మాట్లాడుతూ రాష్ట్రాన్ని సాధించిన జన్మకారుడు సాధించిన రాష్ట్రాన్ని పదేళ్లలోనే దేశానికి ఆదర్శంగా నిలిపిన ధర్మానికుడు బిఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి కేకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలోబీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వేలేటి రాధాకృష్ణ శర్మ, ఎంపీపీ కూర మాణిక్ రెడ్డి, వైస్ ఎంపీపీ కీసరి పాపయ్య, రైతు సమన్వయ సమితి జిల్లా నాయకులు వెంకటేశం, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు ఉమేష్ చంద్ర,గంగాపూర్ సొసైటీ చైర్మన్ కనకరాజ్, అల్లిపూర్ సొసైటీ చైర్మన్ సదానందం, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కుంటయ్య, ఎంపీటీసీ శారద, వేసే మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుధాకర్,వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన

## మాజీ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్ సంజీవరెడ్డి

**మర్కూక్, ఫిబ్రవరి17(ప్రజాజ్యోతి):** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా శనివారం ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో బిఆర్ఎస్ యూత్ నాయకులు సంజీవరెడ్డి కలిసి పుష్పగుచ్చం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కేసీఆర్ పదికాలల పాటు ఆయురారోగ్య ఐశ్వర్యములతో ఉండాలని ఆకాంక్షించారు. అలాగే మర్కూక్ మాజీ సర్పంచ్ భాస్కర్ కేసీఆర్ ను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం

### – మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి

**తొగుట ఫిబ్రవరి17 (ప్రజా జ్యోతి)బీ** బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి తెలిపారు. మండలంలోని వెంకట్రావుపేట కు చెందిన ఎర్రోళ్ల ఎల్లవ్వ భర్త మైసయ్య అనారోగ్యంతో శుక్రవారం మ-రణించాడు. విషయం తెలుసుకున్న మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి ఆయన పార్థీవ దేహానికి నివాళి అర్పించారు.. ఆయన మరణం పట్ల ప్రగాఢ సంతాపం ప్రకటించారు. మైసయ్య భార్య ఎల్లవ్వ, కుమారుడు రాజులను పరామర్శించి రూ. 2000 ఆర్థిక సహాయం అందించారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. పరామర్శించిన వారిలో గ్రామ పార్టీ అధ్యక్షులు పులిగారి శివయ్య, గ్రామ నాయకులు బండారు స్వామి గౌడ్, ఈదుగాళ్ల పర్శరాములు, చంద్రం, లక్ష్మన్, నరేష్, స్వామి, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీపీ కూర మాణిక్య రెడ్డి

**చిన్నకొడూర్,ఫిబ్రవరి 17(ప్రజా జ్యోతి):** మండల పరిధి రామునిపట్ల గ్రామంలో రాక్ ట్యూన్స్ యూట్యూబ్ ఛానల్ ఎంపీపీ కూర మాణిక్య రెడ్డి రాక్ యూట్యూబ్ ఛానల్ ప్రొఫెసర్ వెంకటాపూరం రాకేష్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాక్ టోన్స్ యూట్యూబ్ న్యూస్ ఆధ్వర్యంలో ప్రొఫెసర్,డిపిఓ ఉదయ్ ఆధ్వర్యంలో గ్రామంలో జరుగుతున్నటువంటి నిన్నే చేరాలని సాంగ్ విడుదల చేశారు. పూర్తిస్థాయిలో జీవితంలో ఎంతో గాను సక్సెస్ఫుల్ కావాలని సూచించారు. రాబోయే రోజులలో ఈ ఛానల్ పూర్తిస్థాయిలో విజయవంతం చేయాలని రాక్ టూల్స్ ఛానల్ విడుదల చేసి బృందానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జేరిపోతుల శ్రీనివాస్, బిఆర్ఎస్వి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చెట్టుపల్లి భానుచందర్, బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు గుజ్జరాజ, బిఆర్ఎస్వి గ్రామ శాఖ అధ్యక్షులు పంతం శ్రీనివాస్, మాజీ వార్డు వార్డ్ మెంబర్ కర్ర పోచయ్య, ట్రాక్ యూట్యూబ్ ఛానల్ సభ్యులు డిపిఓ ఉదయ్ బాల్,మహేష్ ,చరణ్ ,బాబు, శంకర్ ,రమేష్ ,శశి ,మల్లేష్ ,కమల్, మాణిక్యం,నాగరాజ్,స్వామి, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## సబ్బుబిళ్ల మీద మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు

### – చిత్రాన్ని చిత్రించి శుభాకాంక్షలు తెలిపిన రామకోటి రామరాజు

**రాయపోల్ ఫిబ్రవరి 17 ప్రజా జ్యోతి** మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారి 70వ జన్మదినం సందర్భంగా వారి చిత్రాన్ని సబ్బుబిళ్ల మీద అద్భుతంగా చిత్రించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, రాష్ట్రస్థాయి కళారత్న అవార్డ్ గ్రహీత రామకోటి రామరాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముఖ్యకారకులు, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. గత 10సంవత్సరాల నుండి 10రకాలుగా కెసిఆర్ భారీ చిత్రాలను చిత్రించానని తెలిపారు.




### బీజేపీ పార్టీ సిద్దిపేట జిల్లా

## ఉపాధ్యక్షులుగా కుడిక్యాల రాములు నియామకం

**గజ్వేల్ ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి )** సిద్దిపేట జిల్లా బీజేపీ పార్టీ ఉపాధ్యక్షులుగా గజ్వేల్ నియోజక వర్గం సీనియర్ నాయకుడు కుడిక్యాల రాములు నియామకం అయ్యారు ఈ సందర్భంగా కుడిక్యాల రాములు మాట్లాడుతూ నా మీద నమ్మకంతో బీజేపీ పార్టీ ఉపాధ్యక్షులుగా అవకాశం రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు బీజేపీ పార్టీ బలోపేతానికి నా శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు కాగా బీజేపీ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పార్టీ కోసం ఎన్నో ఏళ్లుగా పని చేస్తున్న బీజేపీ సీనియర్ నాయకుడు కుడిక్యాల రాములు కు సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్ష పదవి రావడం సంతోషంగా ఉందని రాబోయే రోజుల్లో మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ పార్టీ ఓ బి సి సెల్ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు గర్నేపల్లి కృష్ణమూర్తి అన్నారు.



## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలు



**మర్కూక్ ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి )** తెలంగాణ జాతిపిత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదినం సందర్భంగా శనివారం సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి, బి ఆర్ ఎస్ శ్రేణుల ఆధ్వర్యంలో మర్కుక్ రంగనాయక స్వామి దేవాలయం లో ప్రత్యేక పూజలు జరిపి కేక్ కటింగ్ చేసిన అనంతరం మర్కుక్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో రక్త దాన శిబిరం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ పాండు గౌడ్,జడ్పీటీసీ మంగమ్మ రాంచంద్రం,వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి,ఎంపీటీసీ ల ఫోరం అధ్యక్షుడు కృష్ణ యాదవ్, ఎంపీటీసీ లు, సీనియర్ నాయకులు వంటి మామిడి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ రాందాస్ గౌడ్, వివిధ గ్రామాల మాజీ మాజీ సర్పంచ్ లు ,గ్రామ శాఖ అధ్యక్షులు,బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు యువకులు తదితరులు పాల్గొన్నారు..

## గంజాయి నిర్మూలనకై ఉక్కుపాదం

### – జగిత్యాల డీఎస్పీ రఘు చందర్

### – గంజాయి ముఠా గుట్టురట్టు చేసిన గొల్లపల్లి పోలీసులు



**జగిత్యాల క్రైమ్, ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి) :** గంజాయి తరలిస్తున్న ముఠాను జగిత్యాల జిల్లా గొల్లపల్లి పోలీసులు పట్టుకున్నారని జగిత్యాల డీఎస్పీ రఘు చందర్ తెలిపారు. జగిత్యాల జిల్లా ఎస్పీ సన్ ప్రిత్ సింగ్ ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లాలో గంజాయి నిర్మూలనకు జగిత్యాల డీఎస్పీ రఘు చందర్ ఆద్వర్యంలో ధర్మపురి సీఐ రామ్ నరసింహా రెడ్డి, గొల్లపల్లి ఎస్సై చిర్ర సతీష్ సిబ్బందితో ప్రత్యేక టీంలు ఏర్పాటు చేసి గంజాయి తరలిస్తున్న నిందితులను పోలీసులు పట్టుకున్నారని శనివారం పోలీసులు తెలిపారు. జగిత్యాల డీఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం... గత రెండు సంవత్సరాల నుండి నిందితులు మారంపెల్లి లక్ష్మన్, దొమ్మటి కార్తీక్ గంజాయి తాగుటకు బానిస అయ్యారని, ఖర్చులకు డబ్బులు లేకపోవడం వలన, గంజాయి ఎక్కడైన తక్కువ ధరకు కొని, ఇక్కడకు తీసుకవచ్చి తాగే అంత తాగి మిగిలిన గంజాయి ఎక్కువ ధరకు అమ్మితే పైసలు ఎక్కువ వస్తయని దాని తోటి వారి ఖర్చులు తీర్చుకుంటు, జల్సాలు చేయవచ్చని నిందితులు నిర్ణయించుకున్నారు. గంజాయి ఎక్కడ దొరుకుతుందని తెలుసుకోగ వారి స్నేహితుడు పెగడపెల్లికి చెందిన అజయ్ ఒడిస్సా రాష్ట్రాములో నూకరాజు అనే వ్యక్తి వద్ద గంజాయి తక్కువ ధరకు దొరుకుతుందని, అతని వద్ద గంజాయి తీసుకొని వస్తే మనం వాడుకుని మిగిలింది ఎక్కువ ధరకు అమ్ముకుందామని అజయ్ చెప్పి, నూకరాజు యొక్క అడ్రస్ ఇచ్చారని డీఎస్పీ తెలిపారు. నిందితులు పల్సర్ బైక్ పై వెల్లి ఒడిస్సాలో నూకరాజును కలువగా, నూకరాజు గంజాయి 13.24 కిలోలు, చరాస్ 40 గ్రాముల అట్టి వాటిని బ్యాగులో వేసుకొని అక్కడే పడుకొని బైక్ మీద భద్రాచలం, కరీంనగర్ మీదుగా అబ్బాపూర్ కి వస్తుండగా సాయంత్రం చిల్వకోడూర్ టీ జంక్షన్ వద్దకు రాగానే నిందితుల వద్ద నుండి 13.24 కిలోల గంజాయి, 40 గ్రామ్స్ చరాస్, రెండు సెల్ ఫోన్లు, ఒక పల్సర్ బైక్ ని స్వాదీన పర్చుకున్నామని వివరించారు. స్వాదీన పరచుకున్న గంజాయి, చెరాస్ వీవ రూ.2.65 లక్షల వుంటుందని డిఎస్పీ రఘు చందర్ తెలిపారు. పట్టుపడిన నిందితులు మారంపెల్లి లక్ష్మన్, గ్రామం బాలపల్లి, జగిత్యాల రూరల్ మండలం కాగా దొమ్మటి కార్తీక్ అబ్బాపూర్ గ్రామం పట్టుబడ్డారని మిగిలిన ఇద్దరు అజయ్ పెగడపల్లి, నూకరాజు ఒడిస్సాకు చెందిన వారని, ఇద్దరు పరారీలో ఉన్నారని తెలిపారు. నిందితులను పట్టుకొని గంజాయి 13.282 కిలోలను సీజ్ చేయడంలో చాకచక్యంగా వ్యవహరించిన జిల్లా నోడల్ ఆఫీసర్, ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ధర్మపురి సీఐ రాం నరసింహా రెడ్డి, గొల్లపల్లి ఎస్సై చిర్ర సతీష్, సిబ్బంది జె.వేణు, హలీం, లక్ష్మన్, రమేష్, వేణు, సీడీఆర్ వింగ్ సిబ్బందిని జగిత్యాల జిల్లా ఎస్పీ సన్ ప్రిత్ సింగ్ అభినందించారు.